

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి: 12 | సంచిక : 26 | పేజీలు: 12 | ఆదిలాబాద్ | వేలా: రూ.01 | శుక్రవారం 06 మార్చి 2025 | ఎడిటర్: ఫైసల్ ఖాన్





# ₹ ఐదేళ్లలో 4,03, 664 కోట్ల అప్పులు

**కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్ప రూ.2 లక్షల 20 వేల కోట్లు**

- వెల్లడించిన కాగ్ నివేదిక ...
- అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మార్చి27 (సమయజ్యోతి):** తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది.2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

## కక్ష సాధింపు
# మీదా నాదా

**వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు**

- కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు
- నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
- తెలంగాణను అప్పలకుప్ప చేసి అప్పగించారు
- అప్పలకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
- కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు
- కెటిఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం



**హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

**తమిళనాడు అసెంబ్లీలో**

**స్టాలిన్ తీర్మానం**

**చెన్నై,మార్చి27(సమయజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు.

మిగతా 2 లో

## అప్పలపై కెటిఆర్‌ను ఎకిన రేవంత్

**ఏక మొత్తంలో రుణమాఫీ**

**చేసిన ఘనత కాంగ్రెస్‌దే**

**ఎప్పడెప్పడు ఎంతెంత చేశారో**

**లెక్కలు చెప్పిన సిఎం**

**హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి:** తెలంగాణ అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అప్పులపై లెక్కలతో సహా ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కడిగిపారేశారు.



మిగతా 2 లో

## దొడ్డువడ్లకు 500 బోనస్
# ఎక్కడ ?

- వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?
- మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.
- బిఆర్ఎస్ రాష్టాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్

**హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి:** కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు.



మిగతా 2 లో

## పరిశ్రమల స్థాపనను
# అడ్డుకుంటున్న విపక్షం

**అసెంబ్లీలో సభ్యుల తీరుపై**

**మండిపడ్డ శ్రీధర్ బాబు**




**హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజున సభలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించే ప్రయత్నంలో ప్రభుత్వంపై అవరోధాలు సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

**అంచనాలు అందుకోలేక...**

**ఉప్పల్ లో నిరాశపరిచిన**

**సన్ రైజర్స్ బ్యాటింగ్**



02

## ఓలా,ఊబెర్, ర్యాపిడోల కంపెనీలకు చెక్ పెట్టేందుకు
# కేంద్రం సన్నద్ధం

- ఓలా,ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం
- చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం
- త్వరలోనే దీశీయంగా క్యాబ్ సర్వీసులు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి27(సమయజ్యోతి):** ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే.



మిగతా 2 లో

## దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులను పూర్తి చేస్తాం

**దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించిన మంత్రులు**

**రాష్టంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను**

**పూర్తి చేస్తామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**గత ప్రభుత్వం దేవాదులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపణ**

దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులను ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తి చేస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



2లో.

మొదటి పేజీ తరువాయి

# కక్ష సాధింపు మీదా నాదా

అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు. ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమిషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పోరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

మొదటి పేజీ తరువాయి

# వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుపై గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీ-వల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నామని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటు-లో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# అప్పులపై కెటిఆర్‌ను ఎకిన రేవంత్

తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడే నాటికి రాష్ట్ర అప్పు 72,615 కోట్లు-. ఇతర కార్పొరేషన్ల అప్పు రూ.16,900 కోట్లు-. ఇతర గ్యారెంటీల కింద తెచ్చిన అప్పులు రూ.5000 వేల కోట్లు. ఇవి మొత్తం కలిపి రూ.90,161 కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని బీఆర్ఎస్‌కు అప్పగించాం. 2023లో మళ్లీ మేం అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న అప్పులు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి తెలంగాణ అప్పులు రూ.7.05 లక్షల కోట్లు' అని సీఎం రేవంత్ రెడ్డి లెక్కలతో సహా వివరించి బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టారు. దివాళా తీసిన రాష్ట్రాన్ని మాకు అప్పగించి వెళ్లారని ఫైర్ అయ్యారు. మేం అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో రూ.1.58 వేల కోట్లే అప్పు చేశాం. అందులో బీఆర్ఎస్ చేసిన అప్పులకే సగం మిత్తీలు కట్టామన్నారు. రాష్ట్ర అప్పులకు మిత్తీలు కట్టేందుకే రూ.6లక్షల కోట్లు- తేవాల్సిన పరిస్థితి ఉందన్నారు. మీరు చేసిన అప్పులు, తప్పులకు రాష్ట్రం శిక్ష అనుభవించాల్సి వస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చేసిన రైతు రుణమాఫీపైన సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఏకమొత్తంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామన్నారు.. ఎన్నికలయ్యాక రుణమాఫీకి ఐదేళ్లు పట్టింది.. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు చేయలేదని.. తీరా ఎన్నికల ముందు చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లలో 21 లక్షల మంది రైతులకు రూ.16,908 కోట్లు- రుణమాఫీ చేశారు. కానీ, మేం 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్లు-.. రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. వాళ్లు పదేళ్లలో చేసిన దానికంటే మేం పది నెలల్లోనే ఎక్కువ చేశామని.. ఎన్నికల సమయంలో వాళ్లు ఎగ్గొట్టిన రైతు బంధు కూడా మేమే ఇచ్చామని అన్నారు. వాళ్లు పదేళ్లలో చేయలేని పనులను 10 నెలల్లోనే మేం చేస్తే ఓర్వలేక కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి

# ఓలా,ఊబెర్, ర్యాపిడోల కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం

ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు- సర్వీస్ ప్రొవైడ్లంల్గ÷న ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, దిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే దిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా దిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు. ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

మొదటి పేజీ తరువాయి

# అంచనాలు అందుకోలేక... ఉప్పల్ లో నిరాశపరిచిన సన్ రైజర్స్ బ్యాటింగ్

## ఐపీఎల్ లో నేడు సన్ రైజర్స్ ఐ లక్నో సూపర్ జెయింట్స్

## టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్

## 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు

250 స్కోరంటే అవలీలగా కొట్టేసే సన్ రైజర్స్ హైదరాబాద్ ఇవాళ అంచనాలను అందుకోలేకపోయింది. లక్నో సూపర్ జెయింట్స్ తో పోరులో కనీసం 200 కూడా స్కోరు చేయలేక 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులతో సరిపెట్టుకుంది. అది కూడా సొంతగడ్డ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ ఈ విధంగా ఆడడం అభిమానులను నిరాశకు గురిచేసింది. ఎస్ఆర్ హెచ్ బ్యాటింగ్ చూస్తే... ఓపెనర్ అభిషేక్ శర్మ (6) ఆరంభంలోనే అవుట్ కాగా, ఆ తర్వాతి బంతికే ఇషాన్ కిషన్ (0) డకౌట్ అయ్యాడు. తొలి మ్యాచ్ లో సెంచరీ సాధించి ఎన్నో అంచనాలతో బరిలో దిగిన ఇషాన్ కిషన్ ఆడిన తొలి బంతికే వెనుదిరిగాడు. ఈ రెండు వికెట్లు శార్దూల్ ఠాకూర్ ఖాతాలోకి వెళ్లాయి. మరో ఎండ్ లో ఓపెనర్ ట్రావిస్ హెడ్ దూకుడుగా ఆడి 28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులతో 47 పరుగులు చేశాడు. నితీశ్ కుమార్ రెడ్డి 32, హెన్రిచ్ క్లాసెన్ 26 పరుగులు చేసినా, భారీ స్కోర్లు సాధించలేకపోయారు. ఈ దశలో అనికేత్ వర్మ సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 13 బంతుల్లోనే చకచకా 36 పరుగులు చేశాడు. అనికేత్ ఏకంగా 5 సిక్సర్లు బాదడం విశేషం. అటు, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కేవలం 4 బంతుల్లోనే 18 పరుగులు చేశాడు. కమిన్స్ 3 సిక్సులు బాది అవేష్ ఖాన్ బౌలింగ్ లో వెనుదిరిగాడు.లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 4 వికెట్లతో రాణించగా... అవేష్ ఖాన్ 1, దిగ్వేష్ రాఠీ 1, రవి బిష్ణోయ్ 1, ప్రిన్స్ యాదవ్ 1 వికెట్ తీశారు.

మొదటి పేజీ తరువాయి

# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆ ఘటన వెనుక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయని తెలిసినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటు-న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంపై ప్రతిపక్ష కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చుతున్నామని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కుదరకుండా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ అంశంపై స్పందిస్తూ, బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ- కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఒకేచోట 144 ఫార్మా కంపెనీలను స్థాపిస్తామని చెప్పిన బీఆర్ఎస్, ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నేతలుగా తాము ఫార్మాసిటీ-కి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని కూడా ఆయన స్పష్టంగా తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులను పూర్తి చేస్తాం

దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులను ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తి చేస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్టంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు.మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ములుగు జిల్లాలోని దేవన్నపేట పంపుహౌస్ వద్ద ఆయన దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించారు.ఒక మోటార్‌ను ప్రారంభించి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఆ నీరు నేరుగా ధర్మసాగర్ రిజర్వాయర్లోకి చేరుకుంది. అనంతరం ఇరువురు మంత్రులు అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ సంవత్సరం చివరికల్లా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

# అవయవదానంపై అసెంబ్లీలో బిల్లు

## అవయవదానానికి తాను సిద్దమన్న కెటిఆర్

హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా చివరి రోజు అవయవ దానం బిల్లును వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. కేటీఆర్ అవయవ దానానికి ముందుకొచ్చారు. అవయవదానానికి తాను సిద్ధంగా ఉన్నట్లు- అసెంబ్లీ సాక్షిగా ఆయన ప్రకటించారు. మనం ప్రజా ప్రతినిధులం.. అందరికీ ఆదర్శంగా నిలవాలి. నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై చైతన్యం తేవాలని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో అవయవ దానానికి అందరినీ ప్రోత్సహించే బాధ్యత ప్రజాపతినిధులుగా అందరిపై ఉందని చెప్పారు. ఈ విషయంలో పార్టీ అందరి తరపున తాను మాట్లాడటం లేదని.. వ్యక్తిగతంగా తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ ప్రకటించారు. స్పీకర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఆవరణలో అవయవ దానంపై పేపర్ సైనింగ్ క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. అన్ని నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై క్యాంపులు ఏర్పాటు- చేయాలన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు ఒక రోజు ప్రోగ్రామ్ పెట్టాలని.. అవయవదానం పత్రంపై ఎమ్మెల్యేగా తాను మొదటి సంతకం పెడతానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదే బిల్లు-పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. 'ట్రాన్స్ ప్లాంటేషన్ ను ఆరోగ్య శ్రీ లో చేయండి. అవయవ దానం చేసిన వారికి ప్రభుత్వ లాంఛనాల తో చేస్తే బాగుంటుంది. ఆ గౌరవం కోసం అయినా అవయవ దానం కి ముందుకు వస్తారని సూచించారు.

మొదటి పేజీ తరువాయి

# దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది

రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. -క్రై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. వ్యవసాయ విస్తరణ అధికారులను, పోలీసులను సస్పెండ్ చేశారు.. ప్రజాపాలన ఇలా ఉందంటూ కేటీ-ఆర్ తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతోని డైలాగులతో దాడి చేస్తా అంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిండే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట- విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఏపీలో 28 ఎంపిపీ, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు

### కూటమి, వైసీపీ మధ్య పోటాపోటీ

### ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ్గకుండా 144 సెక్షన్ అమలు

**అమరావతి, మార్చి27(సమయజ్యోతి):**

ఏపీలో స్థానిక సంస్థల స్థానాల 28 ఎంపీపీలు, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి , వైసీపీ మధ్య పోటీ నెలకొంది. కాగా కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో అక్కడ వైసీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా.. అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బిక్కవోలు మండలం బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. ఏపీలోనే తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ గెలిచారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తేతలి సుమను అభినందించారు. కడప జిల్లాలో ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైసీపీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కడప పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ ఛైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనకాపల్లి జిల్లాలో సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న చొక్కాకుల గోవింద్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. దానికి ఈ రోజు ఎన్నిక జరుగుతోంది. దీంతో ఎంపీటీసీలు జనసేన అభ్యర్థి మామిడి లక్ష్మిని వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ మండల ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వైసీపీ 13 గెలిపోందగా టీడీపీ ఒకరు గెలుపొందారు. వైసీపీ నుండి ఒకరు టీడీపీలోకి చేరారు. దీంతో ప్రస్తుతం టీడీపీకి ఇద్దరు, వైసీపీకి 12 మంది సభ్యులు ఉన్నారు. ఇక్కడ ఎన్నికపై ఉత్కంఠత నెలకొంది. ఏలూరు జిల్లాలో కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీటీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది. ఎన్నిక జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

# కొడాలి నానికి జగన్ పరామర్శ

### ఫోన్ చేసి ఆరోగ్యంపై ఆరా

**అమరావతి,మార్చి27(సమయజ్యోతి):**

వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని ఫోన్‌లో వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. నానికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని నిర్ధారించిన ఏఐజీ వైద్యులు.. వైద్య పరీక్షల్లో గుండె సంబంధిత సమస్యలున్నట్టు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు- వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే ఆపరేషన్ కూడా చేయాల్సి ఉంటు -ందని నాని కుటు-ంబ సభ్యులకు ఏఐజీ డాక్టర్లు సమాచారం ఇచ్చారు. ఇక, డాక్టర్లతో మాట్లాడి కొడాలి నాని అనారోగ్యంపై వాకబు చేసి ధైర్యంగా ఉండాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బంధువులు, సన్నిహితులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో నాని ఆరోగ్యంపై ముందుగా వెల్లడించని వైసీపీ నేతలు.. అయితే, నిన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిరావడంతో హైదరాబాద్ లోని కొండాపూర్ గల ఏఐజీ ఆసుపత్రిలో అతడ్ని జాయిన్ చేశారు. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో కొడాలి నాని చికిత్స పొందుతున్నారు.

# పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లు

### కేరళ ప్రభుత్వం నిర్ణయం

**తిరువనంతపురం,మార్చి27(సమయజ్యోతి):**

కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్‌కుట్టి అన్నారు.

# దర్శకుడు రమేష్ సోదరి మృతి

### సంతాపం తెలిపిన డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి, మార్చి27(సమయజ్యోతి):**

టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అతడి సోదరి మాదాసు సత్యవతి గురువారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచింది. దీంతో టాలీవుడ్ ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సత్యవతి మృతిపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. సత్యవతి మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని,ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్‌వేదికగా పోస్ట్ పెట్టారు. దర్శకుడు మెహర్ రమేశ్ సోదరి మాదాసు సత్యవతి హైదరాబాద్‌లో తుదిశ్వాసవిడిచారని తెలిసి ఎంతోబాధపడ్డాను. సత్యవతి ఆత్మకు శాంతికలగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను. వారి కుటుంబం విజయవాడలోని మాచవరం ప్రాంతంలో నివసించేది. చదువుకునే రోజుల్లో వేసవి సెలవులు వచ్చినప్పుడు వారి ఇంటికి వెళ్లేవాళ్లం. రమేష్, సత్యవతి కుటుంబంలోనిఇతర సభ్యులతో కలిసి ఎంతోఆనందంగా సమయం గడిపినజ్ఞాపకాలు ఉన్నాయి. సత్యవతికుటుంబ సభ్యులకు నాహృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

# కడప గెలుపుతో సంబరాలు వద్దు

### రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

### రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**కడప,మార్చి27(సమయజ్యోతి):**

కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కై-వసం చేసుకుంది.దీనిపై స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. హాట్ కామెంట్స్ చేశారు..

# భగవంతుడిపై భారం వేయాలి !(ఆధ్యాత్మికం)

**తిరుమల,మార్చి27(సమయజ్యోతి):**

జీవితానుభవాలను ఉపయోగించి సాధకుడు ఆనందసాధన చేయవలసి ఉంటుంది.ఆధ్యాత్మిక సాధనలో గురుశిష్య సంబంధాలు మర్కట,మార్జాల కిశోర న్యాయాలుగా భాసిస్తాయంటారు పెద్దలు. కోతి పిల్ల తల్లిని అంటిపెట్టుకుని ఉండగా, పిల్లిపిల్ల తల్లి సంరక్షణలో జీవిస్తుంది.ఆధ్యాత్మిక సాధనలో శిష్యుడు, గురువును సంపూర్ణంగా నమ్మక ముందు మర్కట కిశోర న్యాయంగానూ, నమ్మిన తరవాత మార్జాల కిశోర న్యాయంగానూ అలరారుతాయి. అంటే, సంపూర్ణ శరణాగతి పొందిన భక్తుడి యోగక్షేమాలు భగవంతుడే చూసు కుంటాడు. కష్టాలు ముంచుకు వచ్చినా భగవంతుడిపై భారం వేసి తనకు కాదు అన్నట్లు జీవించగల కర్తవ్య పరాయణత్వం ఉంటే సుఖసంతోషాలకు లోటుండదు. సాధనలో ఆ మెట్టుదాకా ఎదిగిన తరవాత సాధకుడిని ఏ కష్టాలూ బాధించవు. మిగిలేది అంతటా ఆనందమే! మానవ జన్మ దేవదేవుని ప్రాప్తి కోసం నిర్దేశితమైంది. ఆ భగవత్ ప్రాప్తి కేవలం ఈ భూమిపైనే సాధ్యం. భక్తి ప్రపత్తి, ఆరాధన, ఆర్తి కలగలిపి సేవిస్తే భగవంతుడు మానవులకు ప్రాప్తిస్తాడని ఎందరో విశ్వసిస్తారు. ఆ ప్రాప్తిని అనుభవించి ఆ అనుభవాన్ని సర్వవ్యాప్తం చేయడమే శరణాగతి.అంతరనుభవంతో తాదాత్మ్యం చెందుతూ కీర్తన చేస్తే భగవంతుడు వశం అవుతాడు.

# కడప జడ్పి చైర్మన్‌గా రామగోవిందురెడ్డి

### ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కలెక్టర్ ప్రకటన

### వెంటనే ప్రమాణ స్వీకారం చేయించిన కలెక్టర్

**కడప,మార్చి27(సమయజ్యోతి):**


కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా బి.మఠం మండలానికి చెందిన జడ్పిటిసి ముత్యాల రామగోవిందు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జడ్పీ చైర్మన్ ఎన్నికకు జెడ్పీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారిగా కలెక్టర్ శ్రీధర్ వ్యవహరించారు. చైర్మన్ పదవికి ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో జడ్పీ చైర్మన్‌గా రామగోవిందరెడ్డిని ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికై-చైర్మన్ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, జడ్పిటిసిలు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చైర్మన్ పదవికి నామినేషన్ ఒకటి మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించామన్నారు. చైర్మన్ అభ్యర్థిని ఇద్దరు జెడ్పిటిసిలు బయపు రెడ్డి, ప్రసాద్ ప్రతిపాదించారని తెలిపారు. చైర్మన్ పదవికి మరొక ప్రతిపాదన అందలేదని చెప్పారు. కోరం పూర్తిగా ఉందని పేర్కొన్నారు. వైయస్సార్ కడప ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గా రామ గోవిందు రెడ్డిని ఎన్ని-కై-నట్లు- ప్రకటించామని పేర్కొన్నారు. వేదిక పైకి ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కడప డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో సీఐలు, ఎస్సైలు, పోలీసులను మోహరించారు.

# విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి

### నేడు విద్యుత్ కార్యాలయా వద్ద ధర్నాలకు సిపిఎం పిలుపు

**విజయనగరం,మార్చి27(సమయజ్యోతి):**

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలని, ఆదానితో చేసుకున్న సేకి విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 28న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు పిలుపునిచ్చారు. విద్యుత్ సాకులు పుస్తకంవిజయనగరం కోట వద్ద కార్మికులుతో కలిసి గురువారం విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎటు-వంటి విద్యుత్ చార్జీలు పెంచమని చెపుతూనె ట్రూఆప్ చార్జీలు, పేరుతో ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేసింది మరల ఇప్పుడు సేకి ఒప్పందం ప్రకారం విద్యుత్ భారాలు ప్రజలపై వేయడం దుర్మార్గం అని తక్షణమే సేకి ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే మరో విద్యుత్ ప్రజా పోరాటం గా మారుతుందని హెచ్చరించారు. రేపు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేస్త్రి రాజు తది తరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

## రాష్ట్ర పిఆర్  శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్, వీసీ ద్వారా కలెక్టర్లతో సమీక్షా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సెర్ఫ్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఎన్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33% ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50% శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీని పై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించాలని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోడౌన్లు లేవో గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్ నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని, పౌర సరఫరాల శాఖ , సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల



నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, నూతన దరఖాస్తులలో రీన్యూవల్స్ కు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలని అన్నారు.నిర్ధారణ క్యాంపు ల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని, దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకొని లబ్దిదారుల వలస వెళ్లినట్లు షిష్టం నమోదు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55 వేల 262 లబ్దిదారుల వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని , జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెటికోట్ కుట్టడం వంటి ఆర్డర్ తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళల చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నవంబర్ నాటికి వీటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ సెల్ఫ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కు అనువైన స్థలాల ఎంపిక చేయాలని, అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్.ఆర్.ఐ.టి నుంచి 50 లక్షల గ్రాంట్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, మెడికల్ సూపర్డెంట్ లక్ష్మీనారాయణ, పౌర సరఫరాల డి ఎం రజిత, డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి. ఎల్.డి.ఎం. మల్లికార్జున్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం బక్కి వెంకటయ్య

**సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్:**

కొన్ని నెలల క్రితం అత్యాచారానికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం మండల కేంద్రానికి వచ్చిన ఆయనను అధికారులు ,దళిత సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు.ముందుగా అంబేద్కర్, కొమరం భీమ్, అన్నాభాహుసాతే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మైనర్ బాలిక కుటుంబాన్ని ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరం, అమానుషం అనాగరిక చర్య అని అన్నారు. అమ్మాయి కుటుంబానికి కలెక్టర్ ప్రత్యేక నిధి నుండి ఆర్థిక సహాయం చేయాలని తక్షణమే కలెక్టర్ ను ఆదేశిస్తామన్నారు.ఈ కేసులో పోలీసులు 22 మంది పై కేసు నమోదు చేశారని అందులో ఎవరైతే తప్పు చేశారో వారికి తప్పనిసరిగా శిక్ష పడాల్సిందేనని,తప్పు చేయని అమాయకుల మీద ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని ఎస్పీకి ఆదేశాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి, తాసిల్దార్ కవితా రెడ్డి, ఎంపీడీవో హైమద్ హాయ్, దళిత సంఘాల నాయకులు అల్లూరి భూమన్న, ప్రశాంత్, బడుగు గంగయ్య, ఉద్ధవ్ కాంబ్లే, డికే.నాందేవ్ , మల్యాల కరుణాకర్, ఉప్పారపు సత్యరాజ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 3న ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాక

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

వచ్చేనెల  ఏప్రిల్ 3న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, ఐదుగురు సభ్యులు జిల్లాలో పర్యటించనున్నారు. చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలా దేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్, వచ్చే నెల 3న జిల్లాలోని వేములవాడకు సాయంత్రం 06.00 గంటలకు చేరుకుంటారు. వచ్చేనెల 4 వ తేదీన ఉదయం 06.00 గంటలకు శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుంటారు. ఉదయం 11.00 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ చేరుకుంటారు. సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకుంటారు. జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

## అధికారుల సమన్వయంతో మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

అన్ని శాఖల అధికారుల సమన్వయంతో మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో  జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని గురువారం కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే సమక్షంలో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. మ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగందుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాతోపాటు డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాల లలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పని చేయాలని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్మూలనకు కమిటీలను కొనసాగిస్తూ, విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్ధాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు  వ్యాసరచన, డిబేట్, పోటీలు నిర్వహించాలని తెలిపారు.నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడారు. అన్ని శాఖల సమన్వయంతో తాము ముందుకు వెళ్లి గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, డి ఐ ఈ ఓ శ్రీనివాస్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఏఓ అఫ్జల్ బేగం, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తి మృతి.. తెలిస్తే సమాచారం ఇవ్వాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ఈనెల 25న ముప్కల్-బాల్కొండ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 45 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తిని.. ఎవరైనా గుర్తిస్తే సమాచారము అందించాలని గురువారము బాల్కొండ ఎస్సై బి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.



## సీ సీ రోడ్డు పనులు ప్రారంబించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగా రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ మార్చి 27 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండలంలోని కుచులాపూర్ గ్రామంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల నుండి రూపాయలు ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టుటకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గజేందర్ నాయకత్వంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కచొరవతో బోథ్ మండలాన్ని అభివృద్ధి చేయడం కొరకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి సీ సీ రోడ్డు పనులను ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో బోథ్ మాజీ ఎం పి టి సీ గొర్ల రాజు యాదవ్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్రర్ మైనార్టీ నాయకుడు అబుద్ యువజన కాంగ్రెస్ నాయకుడు అరుణ్ రెడ్డి మాజీ చైర్మన్ పోతారెడ్డి గంగారెడ్డి నారాయణ మరియు గ్రామ పెద్దలు వార్డు ప్రజలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ హర్షాన్ని వ్యక్తపరిచారు



## ఆదిలాబాద్ - బోథ్ - అడెల్లి రోడ్డు నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 27 బజార్ హత్నూర్**

అసెంబ్లీలో జరిగిన క్వశ్చన్ హావర్ లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ – బోథ్ – అడెల్లి రోడ్డు కొరకు గత ప్రభుత్వం 18 కోట్లు మంజూరు చేసిందని ఇంకా 4 కోట్ల రూపాయలు అవసరం ఉన్నాయని ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఇచ్చొడలో షాదీఖాన నిర్మాణం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ప్రభుత్వం రంజాన్ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని తక్షణమే షాదీఖాన మంజూరు చేయాలని కోరడం జరిగింది.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

# వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అను బంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా…సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యుతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి.ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్బంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

# ర్యాగింగ్ భూతాన్ని తరిమి కొడదాం




సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

విద్యా సంస్థలలో ర్యాగింగ్ ను అరి కట్టేందుకు అనేక కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్ననూ అడపాదడపా ర్యాగింగ్ ఘటనలు చోటుచేసు కుంటునే ఉన్నాయి. ర్యాగింగ్ పేరుతో సీనియర్ విద్యార్థులు జూని యర్ విద్యార్థులను మానసికంగాను మరియు శారీరకంగా గానూ వేధిస్తున్న ఘటనలు ఈ మధ్య కాలంలో అధికంగా చోటుచేసు కుంటున్నాయి. విద్యా సంస్థల్లో తీవ్రమైన ర్యాగింగ్ ఘటనలు జరుగుతున్ననూ కూడా చాలా కొద్ది మంది మాత్రమే ఫిర్యాదు చేస్తుండగా కొందరేమో బయటకు చెప్పుకోలేక మౌనంగా ఉండిపోతున్నారు. కొందరు ర్యాగింగ్ ఒత్తిడి మూలంగా ఏకంగా ఆత్మహత్యలు చేసుకోవడం కడు విచారకరం.ఇటీవల సొసైటీ అగెనిస్ట్ వాయిలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అనే సంస్థ ఉన్నత విద్యా సంస్థలలో ర్యాగింగ్ భూతంపై 1,946 కాలేజీల నుంచి జాతీయ యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్‌కు గత మూడేళ్లలో అందిన 3,156 ఫిర్యాదులను విశ్లేషించి లోతైన అధ్యయనం నిర్వహించి 'స్టేట్ ఆఫ్ ర్యాగింగ్ ఇన్ ఇండియా 2022 - 2024' పేరుతో నివేదికని వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ 2022 - 2024 మధ్య కాలంలో మొత్తం 51 మంది విద్యార్థులు ర్యాగింగ్ కారణంగా ప్రాణాలు కోల్పోవడాన్ని ఈ నివేదిక బహిర్గతపరచింది. ఇలా ప్రాణాలు కోల్పోయిన వారిలో ప్రాణాలను రక్షించాల్సిన వైద్య విద్యార్థులు సగం మంది ఉండడం విషాదకరం.

వైద్య కళాశాలల్లోనే ఎక్కువ సంఖ్యలో ర్యాగింగ్ ఫిర్యాదులు రావడం మూలంగా ఆ వైద్య కళాశాలలను ర్యాగింగ్‌కు 'హాట్‌స్పాట్స్'గా గుర్తించినట్లు ఈ నివేదిక వెల్లడించడం గమనార్హం. భారతదేశ విద్యార్థుల జనాభాలో వైద్య కళాశాలలు కేవలం 1.1 శాతం మాత్రమే ఉన్నప్పటికిని 2022 - 2024 లలో మొత్తం ర్యాగింగ్ ఫిర్యాదులలో 38.6 శాతం, తీవ్రమైన కేసుల్లో 35.4 శాతం మరియు ర్యాగింగ్ సంబంధిత మరణాలలో 45.1 శాతం వైద్య కళాశాలలు కలిగి ఉండడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం అని నివేదిక పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. గతంలో రాజస్థాన్ లోని కోటాలో 57 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడడం మూలంగా ఆ కోటా విద్యార్థుల ఆత్మహత్యలపై దేశంలో విస్తృత చర్చ జరుగుతున్నప్పటికిని కూడా ర్యాగింగ్ వల్ల సంభవించే మరణాలపై పౌర సమాజం, మీడియా, విద్యాసంస్థలు మరియు ప్రభుత్వం సమాన శ్రద్ధ చూపడం లేదు అని నివేదిక వెల్లడించడం తద్వారా ఆయా విద్యా సంస్థల మరియు ప్రభుత్వ వైఫల్యాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి అని చెప్పవచ్చు. ర్యాగింగ్ ఘటనలు పునరావృతం కాకుండా ఉండే దిశగా ఈ నివేదిక పేర్కొన్న సూచనలను విద్యాసంస్థలు పకడ్బందీగా అమలు పరచాల్సిన అవసరం తప్పకుండా ఉంది. తద్వారా విద్యా సంస్థలలో ర్యాగింగ్ ఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చు.

**కామిడి సతీష్ రెడ్డి**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

# ఎస్సీ,ఎస్టీ కేసులు,ల్యాండ్ సర్వీస్ కేసులు ఏప్రిల్ మాసం చివరి లోగా పరిష్కరించాలి

**- ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య-జిల్లా కలెక్టర్ పని తీరు భేష్ అన్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మెన్**



**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

తెలం గాణ రాష్ట్ర షెడ్యూల్డ కులాలు, షెడ్యూల్డ తెగల కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య గురువారం కలెక్టరేట్ కు చేరుకున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీవో ఖుష్బూ గుప్తా,ఈఎస్పీ కాజల్ ,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్,డీఎస్పీ జీవన్ రెడ్డి,డిఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మెన్ తో పాటు సభ్యులు రేణి కుంట్ల ప్రవీణ్,కుస్రం నీల దేవి, కొంకటి లక్ష్మి నారాయణ,రాంబాబు నాయక్, జిల్లా శంకర్ లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ కులాలు,షెడ్యూల్డ తెగల కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య,సభ్యులు ల్యాండ్ సర్వీస్ ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక నిది అట్రాసిటీ ఆర్ఓఆర్ పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా వినూత్నమైన రీతిలో అభివృద్ధి పథం లో జిల్లాను ముందుకు తీసుకువెళుతున్న జిల్లా కలెక్టర్ పనితీరును అభినందించారు.ల్యాండ్ సర్వీస్,అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో సమీక్షించి,ఆయా శాఖలలో ఎస్సి,ఎస్టీ కేసులు వివరాలు,శాఖలలో ఖాళీల వివరాలు, తదితర అంశాలు అధికా రులను అడిగి తెలుసుకున్నారు. గుడిహత్నూర్ మండలంలో జరిగిన సంఘటన చాలా భాదాకరమని,ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను శాఖల వారిగా కమిషన్ చైర్మన్ కు పీపీటీ ద్వారా వివరించారు.సమావేశ అనంతరం ఎస్సీ,ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, కే.నీలాదేవి,లక్ష్మీనారాయణ తదితరులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎసి,ఎస్టీ కమిషన్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆదిలాబాద్ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు,ఆదిలాబాద్ ఆర్ఓఆర్ పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు ఆర్ఓఆర్ సమస్యల గురించి దిశానిర్దేశం చేసారు.పలు సమస్యల అర్జీలను వారు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొనగా,ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి,జిల్లా సహకార అధికారి బి.మోహన్,జిల్లా ఏడీసీసీ బ్యాంక్ ఆదిలాబాద్,ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్ రెడ్డి,బ్యాంకు డైరెక్టర్లు,బ్యాంకు జిఎమ్, డీజీఎమ్,ఎజిఎం లు మరియు వివిధ సహకార సంఘాల ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా,తలమడుగు మండలం భరంపూర్ గ్రామంలో దాడి సురేష్ గారి జ్ఞాపకార్తం వారి కుమారుడు మహేష్ యాదవ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం రోజు సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి,ముడుపు కేదారీశ్వర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.తండ్రి పేరిట సేవ చేయాలనే ఆలోచన గొప్పదని మహేష్ యాదవ్ ను మౌనిష్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లేష్, గంగారాం, మల్లారెడ్డి,రమాకాంత్,దాడి మల్లేష్,అశోక్ యాదవ్,అనిల్ ఆశన్న తదితరులు ఉన్నారు.



# నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలి కలెక్టర్ సందీప్ కుమార్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా చిప్పలపల్లి గ్రామంలో మిషన్ భగీరథ అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో నీటి సరఫరా పై అధికారులను ఆరా తీశారు. డిమాండ్ ఎంత? సరఫరా ఎంత అని అడిగి తెలుసు కున్నారు. అనంతరం ముస్తాబాద్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ప్రాంతం, ఎస్సీ కాలనీ లో పర్యటించి, నీటి సరఫరా పై వివరాలు సేకరించారు. ఈ వేసవిలో ఎక్కడా తాగు నీటి సమస్య రాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. దీనికి కావాల్సిన సామాగ్రిని సేకరించాలని, అధికారులు, సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. విద్యా లయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తా బాద్ మండలం నామాపూర్ లోని మోడల్ స్కూల్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు పరిశీలించారు. అనంతరం హాస్టల్ లో కిచెన్ గది, స్టోర్ రూమ్, సామాగ్రిని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని పలువురు పేషెంట్ల ను కలెక్టర్ ఆరా తీశారు. ముస్తాబాద్ మండలం పోత్గల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపీ, సిబ్బంది రిజిస్టర్, ల్యాబ్, మందులు పంపిణీ చేసి గది, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్ గదిని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సర్కార్ ఆసుపత్రిల్లోనే ఎక్కువ సంఖ్యలో డెలివరీలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇక్కడి పిహెచ్ కి కావాల్సిన వైద్యులు, సిబ్బందిని త్వరలో నియమిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మిషన్ భగీరథ అధికారులు జానకి, ప్రేమ్ కుమార్, రాము, ఎంపీడీవో బీరయ్య, డా. గీతాంజలి పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకంనిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ సంపెర్ల అడేల్లు

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు తీపి కబురుగా శుభవార్త చెప్పింది. స్వయం ఉపాధి పథకం (సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ స్కీం) కోసం దరఖాస్తులు ప్రారంభించింది. రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన వారికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనుంది. ఎస్సీ, ఎస్టి, బిసి మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఈ స్కీం కోసం ఆన్లైన్ ద్వారా మార్చి 17 నుండి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన వారికి 60% నుంచి 80%శాతం సబ్సిడీ వర్తిస్తుందని టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ సంపెర్ల అడేల్లు తెలిపారు ఈ సందర్భంగా అదిలాబాద్ జిల్లా మావల మండలం లోని వాఘుపూర్ గ్రామంలో వారి స్వహగృహంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత ను పట్టించుకున్న దాఖలాలు లేవు ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వలేదు నోటిఫికేషన్ ఇచ్చిన పేపర్ లీకేజీలు అందుకే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెతింపారని నిరుద్యోగ భృతి ఇస్తా అని మోసం చేసిందని ఎద్దేవ చేశారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వచ్చిన ఒక సంవత్సరం లో 55వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిది అని గుర్తు చేసారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగ చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని. ఎస్ సి ఎస్ టి, బి సి మైనార్టీ యువత కు.6000కోట్లతో 5లక్షల యువత కు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశ్యం తో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు ఇప్పుడు రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చి నిరుద్యోగు ల ఆర్థిక పరిస్థితి నీ మెరుగుపరిచడానికి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోగలరని సంపెర్ల అడేల్లు తెలిపారు

## నల్లమల్ల ముద్దుబిడ్డ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

సమయజ్యోతి న్యూస్ అచ్చంపేట

పలకపల్లి గ్రామంలోని గుడిబండ రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు.

పోలిశెట్టి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లమల్ల ముద్దుబిడ్డ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు గుండె ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకోవాలని ప్రత్యేకమైన పూజలు నిర్వహించిన పోలిశెట్టి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. గట్టు ములలీధర్ రెడ్డి, గంట్ల సునీల్ కుమార్, ఆకారపు నాగరాజు, ఆకారపు అంజి, ఆకారపు పరమేష్, బుచ్చయ్య, మల్లేష్, వెంకటయ్య, గౌడ్ రాజేందర్,ప్రవీణ్ రెడ్డి, నిరంజన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఉపకులపతిగా నందకుమార్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

సమయజ్యోతి వరంగల్ బ్యూరో

వరంగల్ లోని కాలోజీ నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా డాక్టర్ పి.వి.నంద కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల సంఘం నాయకులు, ఆయనకు అభినందనలు తెలిపారు. టీ-జూడా రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ శ్రీనాథ్, కాకతీయ మెడికల్ కాలేజీ జూడా ఉపాధ్యక్షుడు అశ్విని నవదీప్, డాక్టర్ నంద కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మార్చి 27

కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్ అధికారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. వివిధ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ౌ %ప్రజలంతా అన్ని పండుగలను కలిసికట్టుగా సహోదర భావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల సారం ఒకటేనని, ప్రజలంతా కలిసికట్టుగా ఉంటూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. సమాజ సేవ, దయాగుణం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్యశాఖలో బయోమెట్రిక్ హాజరు

### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మార్చి 27.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల లో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు. గతంలోనే అన్ని ఆరోగ్య కేంద్రా లలో బయోమెట్రిక్ ద్వారా హాజరును పర్య వేక్షించడం జరిగిందని అయితే సాంకేతిక ఇబ్బం దుల వల్ల బయోమెట్రిక్ మర మ్మత్తుల వల్ల కొంతకాలంగా కొన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ పనిచేయ లేదని తెలిపారు. వాటన్నిటిని కూడా మరమ్మత్తులు చేయించి అవ సరమైన చోట కొత్త వాటిని బిగించి ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ హాజ రును అమలు చేస్తున్నట్టు తెలిపారు.



## ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ ను ఏర్పాటు చేయాలని పార్లమెంట్లో ప్రస్తావించిన ఎం పి గోడం నగేష్

సమయజ్యోతి న్యూస్ మార్చి 27 బజార్ హత్నూర్

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ లోక్ సభలో ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల కోరిక ఆయిన విమానాశ్రయం మంజూరు గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కేంద్ర విమానయాన మంత్రి ఈ మధ్య మాట్లాడుతూ ఆదిలాబాద్ విమానాశ్రయం వ్యూహాత్మకమైన ప్రాంతమని, తెలంగాణ జిల్లాలతో పాటు మహారాష్ట్ర చత్తీస్ గడ్ రాష్ట్రాలకు కూడా ఎంతో ఉపయోగమని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు కూడ ఫ్రి పెజిబులిటీ స్టడీ రిపోర్ట్ ను రాష్ట్ర ప్రభుత్వన్ని కోరరు అని అన్నారు. ఆ రిపోర్ట్ ను త్వరగా తెప్పించి విమానాశ్రయం మంజూరు చేయాలని కోరారు.



## భూ తగాదాల విషయంలో వ్యక్తిపై కత్తితో దాడి

### కేసు నమోదు చేసిన ఎస్ఐ నవీద్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ....నారాయణపేట జిల్లా



మండల పరిధిలోని గుడేబల్లూర్ గ్రామంలో గురువారం మధ్యాహ్నం భూతగాదతో జరిగిన ఘర్షణలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం గుడిబాల్లుర్ గ్రామ శివారు గల సత్యసాయి పంప్ హౌస్ సమీపంలో సర్వేనెంబర్ 119/ఈ లో మూడు ఎకరాలు పొలం వాకిటి అనురాధ మరో మూడు ఎకరాల పొలం బాగ్లిశంకర్ పేరుమీద ఉంది. వారిద్దరి మధ్య 9 గుంటల పొలం వివాదంలో ఉన్నది.ఇట్టి 9 గుంటల పొలంలో వాకిటి అనురాధ అత్త సమాధి ఉండగా వాటిని తొలగించారని బాగ్లి శంకర్ గొడవకు దిగగాడు. అందులో అనురాధ కొడుకు అయిన వివేకానంద మీద బాగ్లి శంకర్ అతని భార్య గీత కత్తితో దాడి చేయగా వివేకానంద మెడపై బలమైన రక్త గాయం అయిందని తెలిపారు. గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవిద్ తెలిపారు

# రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు సరఫరా

## మండల వ్యవసాయ శాఖ అధికారి సుదర్శన్ గౌడ్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ...నారాయణపేట జిల్లా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో అన్ని వర్గాల మహిళా రైతులకు మాత్రమే వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ఇచ్చుటకు వీలు కల్పించింది. అలాగే ఎస్సీ ఎస్టీ మహిళా, చిన్న మరియు సన్నకారు రైతులకు (5ఎకరాల లోపు ఉన్న) రైతులకు 50% సబ్సిడీ వుంటుంది. పెద్ద కారు రైతులకు 40% సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. అలాగే వ్యవసాయం చేస్తు, ఇప్పటి వరకు యాత్రియాకరణలో లబ్ధి పొందని మహిళా రైతులకు మొదటి ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతుంది. మండలం లో బ్యాటరీ/చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రయెర్స్, రోట వేటర్స్, బ్రష్ కటర్, కల్టివేటర్/ ఎంబీప్లాగ్ /కాజ్ వీల్స్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి.రోటవేటర్స్/కల్టివేటర్స్/ఎంబీ ప్లాగ్ /కాజ్ వీల్స్ కావల్సిన రైతులు ట్రాక్టర్ యొక్క ఆర్ సి మహిళా రైతు పేరున తప్పనిసరిగా ఉండాలి. భూమి మాత్రం జీవిత భాగస్వామిలో ఎవరిపైనైనా ఉండవచ్చు.వ్యవసాయ యాంత్రీకరణ కు అప్లికేషన్ ఇవ్వదల్సిన రైతులు కృష్ణ రైతు వేదికలో ఇవ్వాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కోరారు.కావల్సిన ధ్రువ పత్రాలు 1.అప్లికేషన్ ఫారం,2.పట్టదార్ పాస్ పుస్తకం (జిరాక్స్ ),3. ఆధార్ కార్డు జిరాక్స్,4. ట్రాక్టర్ ఆర్సి జిరాక్స్ నోట్:లబ్ధి దారుల ఎంపిక తరువాత సంభదిత పరికరం సరఫరా చేసే కంపనీ పేరున డిడి తియ్యాల్సి వుంటుంది.

# రాజ్యాంగ పరిరక్షణకు ఊరురా ర్యాలీలు: కేకే మహేందర్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజ్యాంగ పరిరక్షణకు గ్రామ గ్రామాన ర్యాలీలు నిర్వహించాలని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో గురువారము జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలని కుట్రలు చేస్తున్నదని వివరించారు




# వన్నెల్ బి చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం వన్నెల్ బి చౌరస్తా వద్ద జిపి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాల ఏర్పాటుకు నాయకులు ముందుకు రావాలన్నారు. ఎంపీఓ గంగా మోహన్, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, రాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




# జిల్లా కేంద్రంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్న న్యాయవాదులు.బార్ అసోసియేషన్ యొక్క అధ్యక్ష,కార్యదర్శి,ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలు జరుగుతుండగా, మిగిలిన పదవులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సాయంత్రం తర్వాత ఎన్నికల లెక్కింపుతో పాటు ఫలితాలు వెలువడనున్నాయి.బార్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా కోర్టు ప్రాంగణంలో సందడి నెలకొంది.




# నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్

నిర్మల్ బ్యూరో మార్చి 27.



ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇంది రమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనులను పరిశీ లించారు. హౌస్ డిజైన్, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలను చేసారు. నిర్మాణ నాణ్యతను మెరుగుపరచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బం దులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూ ర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లు లేని పేదవారికి ఇండ్లను అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసు కువచ్చిం దన్నారు. అన్ని మండ లాల్లో నిర్మించ తలపెట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పకడ్బం దీగా చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే కొనసాగు తోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు.అనంతరం ఎంపీ డివో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ, పట్టణ పరిధిలో ఆస్తిపన్ను వసులును వందశాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.

ఎల్ ఆర్ ఎస్ కు ఈనెల 31 వరకు గడవు ఉన్నందున దస్తుదారులు 25 శాతం లబ్ధి పొందేలా ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక రీచ్ లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్లో పెట్టవద్దు

## ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్, వీసీ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్




ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్లో పెట్టవద్దని ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ ఆదేశించారు. ప్రజా భవన్ ప్రజావాణి దరఖాస్తులు, ఎన్ బీఎఫ్ఎస్ తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల నుండి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుదారులు ఒకే ఆర్జీని పట్టుకొని పదే పదే రాకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన వారి సమస్యలు తప్పకుండా పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎన్ బీ ఎఫ్ ఎస్ పై ప్రచారం చేయాలని, అర్హులందరికీ సహాయం అందేలా చూడాలని తెలిపారు. తహసీల్దార్లు, ఆర్డీవో లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఉగాది పండుగ పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం

## అన్నదాన కార్యక్రమం నిర్వహించిన శ్రీ శ్రీశైల మల్లికార్జున బ్రమరాంబిక సేవా సమితి

సమయజ్యోతి న్యూస్ కృష్ణ
నారాయణపేట జిల్లా



హిందూ పురాణాల ప్రకారం అన్ని దానాలలో కన్న ఉత్తమమైన దానం అన్నదానం గొప్పది అని పెద్దలు చెబుతుంటారు. ఎందుకంటే ఒక పూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు.ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని పెద్దలు చెబుతుంటారు. ఇలాంటి పుణ్య కార్యక్రమాన్ని శ్రీశైలం లోని గత 9 సంవత్సరాల నుండి ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ శ్రీశైల మల్లికార్జున బ్రమరాంబిక సేవా సమితి కర్ణాటక జామకాండి,యాదగిరి మరియు గూడెబల్లూర్ సేవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 24నుండి ఏప్రిల్ 2వ తేది వరకు కర్ణాటక జామకాండి వారు 10రోజులు 24గంటలు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అలాగే గూడెబల్లూర్, మురహర్ దొడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో 24నుండి 27వరకు 4రోజులు 24గంటలు మొత్తం 6లక్షల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీ శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు,సోమ రాఘవేంద్ర, సోమ సంతోష్, వీరేష్, బసప్ప సౌకర్, సంగప్ప గౌడ, మంజునాథ్ నాయక్,రాజు ఖానాపూర్, మురహరదొడ్డి జిందప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ఆహారధాన్యాల దిగుమతులు

## దేశీయంగా రైతుకు సవాల్

**న్యూఢిల్లీ,మార్చి27(సమయజ్యోతి):**

దేశంలో ఆహార ధాన్యాల దిగుమతులపై దృష్టి సారించాలి. అంతేగాకుండా సమీక్షించుకోవాలి. మనదేశంలో అన్నిరకాల ధాన్యం పండుతున్న దిగుమతులు చేసుకోవడం, ఇక్కడి రైతులకు భరోసా లేకుండా చేయడం సరికాదు. అలాగే ప్రజలకు కూడా సరసమైన ధరలకు ఆహారా ధాన్యలు దక్కడం లేదని గుర్తించాలి. రైతులను ప్రోత్సహించడం ద్వారా అన్నిరకాల పంటలు పండించే అవకాశం ఉన్న భూములను ఉపయోగించుకోవాలి. రైతులను ప్రోత్సహిస్తే అన్నిరకాలు పంటలు పండిస్తారు.అందుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయి.గతంలో రికార్డు స్థాయిలో 97 మిలియన్ టన్నుల గోధుమ ఉత్పత్తి అయిన నేపథ్యంలో, కేవలం 8 లక్షల టన్నుల గోధుమలను ఉక్రెయిన్, రష్యా నుంచి జీరో డ్యూటీతో దిగుమతి చేయడం ఆర్థికంగా అర్థరహితం. రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లిపాయలను వీధుల్లో పారేసిన ఘటనలు ఇంకా మనం మర్చిపోలేదు. ఇదిలా ఉండగా, గతంలో పండుగల సమయంలో ప్రభుత్వం 3 లక్షల టన్నుల చక్కెరను 25 శాతం డ్యూటీని తగ్గించి మరీ దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. పప్పు ధాన్యాలు దేశంలో విరగపండిన సమయంలో అది జరిగిందని నివేదిక వివరించింది. దీనితో ధరలు పడిపోయి, రైతులు అత్యంత చౌకగా తమ ఫలసాయాన్ని అమ్ముకోవలసి వచ్చింది.ఒక్క శనగ పప్పు మినహా మిగిలిన పప్పు ధాన్యాలు అన్నింటిపై రైతులకు లాభంలో మార్జిన్ 30 శాతం పడిపోయింది. ఇదే తరహా ధరలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో ఈసారి పండిన పెసర, కందిపప్పుకు కొనుగోలుదారులు లభ్యం కావడం లేదు. హోల్ సేల్ ధరలు పెరగక పోవడంతో పరిస్థితి ఆశా జనకంగా లేదు. భారత దేశం ఇప్పటికే లక్షల టన్నుల పప్పు ధాన్యాలను మొజాంబిక్ నుంచి దిగుమతి చేసు కునేందుకు ఒప్పందంపై సంతకాలు చేసింది. రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా నుంచి పప్పు ధాన్యాలు, నూనె గింజలను దిగుమతి చేసుకునేందుకు సంప్రదింపులు జరుపుతోంది. అమెరికా వ్యవసాయ శాఖ భారత్ సోయాబీన్ దిగుమతులను పెంచుకోవాలని సూచించ డంతో, వంట నూనెల దిగుమతులపై పెంచిన సుంకాన్ని గణనీయంగా తగ్గించడ మంటే, వ్యవసాయ ఔట్‌సోర్సింగ్ అనేది మినహాయింపుగా కాక విధానమై పోయింది. ఇది మన ఆహార స్వయం పోషకత్వానికే కాదు కోట్లాది సన్నకారు రైతుల జీవనోపాధికి ముప్పుగా పరిణమించింది. ఇలాంటి విధానాలను సమీక్షించుకోవాల్సిన సమయంఉంది. అప్పుడేరైతులకు మేలు జరుగుతుంది. ఆహారాన్ని దిగుమతి చేసుకోవడం అంటే నిరుద్యోగాన్ని దిగుమతి చేసుకోవడమే అన్న వాదనలో వాస్తవం గ్రహిచాలి. చౌకైన దిగుమతులను అనుమతించడమంటే, వ్యవసాయం నుంచి రైతులను బలవంతంగా బయటకు పంపడమే. పంటలు దిగుబడులు సమయంలో దిగుమతులు వెల్లవలా వచ్చిపడటాన్ని ఎలా సమర్థించు కుంటారు. అందువల్ల ధాన్యం ఉత్పత్తి, దిగుమతులు, ఎగు మతులు తదితర అంవాలపై స్పష్టమైన వ్యయసాయ విధానం రూపొందిం చుకుంటే తప్పమనం సంక్షోభం నుంచి బయటకురాలేం.

# సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలని సూచన

**హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):**

హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్ , పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు. రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా ఈ గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్? ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి విషయాల్లో భూసేకరణ చేస్తే అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు.



# సంఘ పక్షాన పోరాటానికి సిద్ధం

## మునగాల మణిపాల్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్**




తెలంగాణ టీచర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా శాఖ అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షతన సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ భవన్ సమావేశ మందిరంలో గురువారం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర శాఖ అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రశాంగించారు ఉపాధ్యాయులు అనేక రకాలైన సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారని సంఘ పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన చేసినట్లు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల సాధన పట్ల చిత్తశుద్ధిని చూపని పక్షాన ప్రత్యక్ష పోరాటానికి సంఘం సిద్ధంగా ఉందని తెలిపారు ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం సంఘ పక్షాన చేసె ఉద్యమాలను విజయవంతం చేయుటకు ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయాలని కార్యవర్గ సభ్యులకు సూచించినారు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులు సంఘ బాధ్యులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో తాము దాచుకున్న జిపిఫ్ నుండి కొంత సొమ్ము ఉపసంహరణ ఋణం కోసం ధరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి పెండింగులో ఉండడం వల్ల ఉపా ధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారని మనోవేదనకు గురైతున్నారని తమ ఆవేదనను వెలిబుచ్చారు అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలై వైద్యం చేయించు కున్న బిల్లులు సమర్పించి ఏండ్లతరబడి రియంబర్స్ మెంటుకోసం ఎదురుచూస్తున్న పరిస్థితులపై తమ ఆవేదనను వెలిబుచ్చారు కామన్ సర్వీసు రూల్స్ లేక మండల విద్యాధికారి జూనియర్ లెక్చరర్లు డైట్ లెక్చరర్లుగా పదోన్నతులు పొందే అవకాశాలు లేక తీవ్ర మానసిక ఆందోళనతో ఉపాధ్యాయులు ఉన్నారని అయిన ప్రభుత్వాలలో కనీస స్పందన కరువవడం శోచనీయం అని తమ మనోవేదనలను వెలిబుచ్చారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి అన్ని మండలాలకు మండల విద్యాధికారి పోస్టులను అన్ని శాసనసభ నియోజకవర్గాలకు ఉప విద్యాధికారి పోస్టుల మంజూరి చేసి ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వార నింపాలని తద్వార ఉపాధ్యాయుల మనోవేదన తగ్గు తుందని విద్యారంగం బలోపేతం అవుతుందని పలువురు తమ అభిప్రాయాలను తెలియజేసారు టిటియులో వివిధ సంఘాల నాయ కులు ఆర్ యుపిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికూమార్ 70 మంది తమ కార్యకర్తలతో యస్టియు జిల్లా కార్యదర్శి బియన్ రాజు 20 మంది తమ కార్యకర్తలతో ఈ రోజు రాష్ట్ర అధ్యక్షులైన మణిపాల్ రెడ్డి సమక్షములో తమ సంఘం టిటియులో చేరినట్లు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంచార్జి బలవంత రెడ్డి రాష్ట్ర కార్యదర్శి మొగులయ్య సహ అధ్యక్షులు శంకర్ కార్యదర్శులు రాములు సుభాష్ మహిళ కార్యదర్శి సుమాలిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి మోహన్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది సందర్భముగా పలు తీర్మాణాల చేసారు పే రివిజన్ కమిటీ రిపోర్టును వెంటనే తప్పించుకొని 1జులై 2023 నుండి నగదు రూపంలో చెల్లించాలి పెండింగులో గల 5 డిఏ బకాయలను విడుదల చేసి నగదు రూపంలో చెల్లించాలని ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పెన్షనర్లకు అన్ని కార్పోరేటు ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అందించాలని ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్నిరకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్రంలోని అన్ని మండలాలకు మండల విద్యాధికారుల పోస్టులు మంజూరి చేసి ఉపాధ్యాయులకు పదోన్నతుల ద్వార భర్తీచేయాలని ఉపాధ్యాయులను పదోన్నతుల ద్వారా జూనియర్ కళాశాలల లెక్షరర్లుగా డైటు కళాశాలల లెక్చరర్లులుగా బదులిచ్చారు భౌతిక వసతులు కల్పించాలని బోధనాభ్యసన సామాగ్రిని అందించాలని పూర్వ ప్రాథమిక తరగతులను ఏర్పాటు చేసి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరి చేయాలని పాఠశాలలకు కంప్యూటర్లను అందజేసి కంప్యూటర్ టీచర్ల నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మాణాలు చేసారు

# గ్రామీణ వైద్యుల వ్యాపార దృష్టి

## ప్రైవేట్ వైద్యుల తీరుతో ఆందోళన

**నిజామాబాద్,మార్చి27(సమయజ్యోతి):**

ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్‌ఎంపిలు ప్రజల ప్రాణాలదీమదకు తెస్తున్నారు.ప్రాథమిక చికిత్సల వరకు వారు బాగానే పనిచేస్తున్నారు. సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడుతున్నారు. అయితే కాసుల కక్కుర్తితో వచ్చీరాని వైద్యం చేయడం, సమీప ఆస్పత్రుకలు బ్రోకర్లుగా మారి పేదలను వంచిస్తున్నారు. ఇలా తమకు తోచిన విధంగా ప్రైవేట్ డాక్టర్లు దందాలకు తెరలేపారు. వేలాది రూపాయలు వైద్యం పేరిట దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. ఈ దశలో జిల్లాల్లో కూడా ఆస్పత్రుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. అక్రమంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లపై జిల్లా వైద్యాధికారులు గతంలో ఓమారు మెరుపుదాడులు చేశారు. పలువురు ఆర్‌ఎంపీలు దవాఖానలు ఏర్పాటు చేసి వైద్యం చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా క్లినిక్‌లను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొందరు ఆర్‌ఎంపీలు ప్రభుత్వ అనుమతులు పొందకుండానే వైద్యశాలలు నిర్వహిస్తున్నారు. చిన్నపాటి అనారోగ్యానికి గురై వారి వద్దకు వెళ్తే రోగులను భయాందో ళనకు గురి చేస్తున్నారు. అవసరం లేకున్నా పలు టెస్టులు చేయిస్తున్నారు. మందులు అంటగడుతున్నారు. అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నావని అధికారులు పలుచోట్ల గుర్తించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వైద్యశాలలు, ఆర్‌ఎంపీలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

## వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం

**నల్గొండ, మార్చి27(సమయజ్యోతి):**

నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.




# నిశ్చితార్థం అయిన తర్వాత బట్టతల ఉందని పెళ్లికి నిరాకరణ

## మనస్తాపంతో

## యువకుడి బలవన్మరణం

**హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):**

నిశ్చితార్థం అయిన తర్వాత పెళ్లికి యువతి నిరాకరించడంతో యువకుడు మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఈ విషాదకర ఘటన హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. గుజరాత్‌కు చెందిన ప్రకాష్‌మాల్ దంపతులకు ఇద్దరు కుమారులు.. వీరిలో చిన్న కుమారుడు పురోహిత్ కిషోర్ ఎంబీబీఎస్ డాక్టర్‌గా అల్వాల్ బస్తీ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు.. ఈ క్రమంలోనే.. కిషోర్‌కు కొన్నిరోజుల కిందట ఓ అమ్మాయితో నిశ్చితార్థం జరిగింది. అంతా బాగానే ఉందనుకున్న క్రమంలోనే.. కిషోర్ కు బట్టతల ఉండడం, ఇతర కారణాల వల్ల ఆ అమ్మాయి అతనితో పెళ్లికి నిరాకరించింది.. దీంతో నిశ్చితార్థం అర్థాంతరంగా రద్దయింది. ఆ తర్వాత కిషోర్ కు వివాహం చేసేందుకు కుటుంబసభ్యులు సంబంధాలను చూస్తున్నా కుదరడం లేదు.. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన కిషోర్ బుధవారం ఉదయం తన ద్విచక్రవాహనంపై ఇంట్లో నుంచి బటయకు వెళ్లాడు.. ఆ తర్వాత బొల్లారం వెళ్లి అక్కడ రైల్వేస్టేషన్ వద్ద వాహనాన్ని ఉంచాడు.. అనంతరం సమీపంలోని క్యావలరీ బ్యారక్ రైల్వేస్టేషన్ ప్రాంతానికి చేరుకున్న కిషోర్.. నిజామాబాద్ నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న హుజూర్‌సాహిబ్ నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. గుర్తించిన రైలు లోకో పైలెట్.. జీఆర్పీ పోలీసులకు సమాచారాన్ని అందించారు.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. అతని వద్ద ఉన్న గుర్తింపు కార్డు చిరునామా ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు.. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గురువారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. కిషోర్ మృతితో కుటుంబంలో విషాదఛాయులు అలుముకున్నాయి..



# స్టాలిన్ బుట్టలో పడి కేంద్రంపై నిందలు

## డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బిజెపి

హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):

అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

# కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

## ఎప్రిల్ 1 నుంచి ప్రారంభానికి ఆదేశాలు

హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):

కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు- చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎ-క్సై-÷-సజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎ-క్సై-÷-సజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

# బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

## తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ

న్యూఢిల్లీ,మార్చి27(సమయజ్యోతి):

బంగ్లాదేశ్ 53వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ-లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

# ఎసిబికి చిక్కిన విద్యుత్ అధికారి

## లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):

అవినీతి అధికారులను ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తూ కటకటాల్లోకి నెడుతున్నా వారి తీరు మారడం లేదు. ఎసిబి అధికారులు దాడుల్లో మరో విద్యుత్ శాఖ అవినీతి అధికారి కటకటాల పాలయ్యాడు. జీడిమెట్ల డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఏఈ ఎస్ సురేందర్ రెడ్డి దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో పని చేస్తున్నాడు. దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని బౌరంపేటకు చెందిన ఓ వ్యక్తి కి సంబంధించిన 11 కెవి లైన్ షిఫ్టింగ్ కోసం ఎస్టీమేషన్ వేసేందుకు 30 వేలు రూపాయల లంచం ఆశించడంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదుతో గురువారం 2:45 నిమిషాలకు అవినీతి నిరోధక శాఖ సిటీ- రేంజ్ యూనిట్-2 డిఎస్పీ పి.శ్రీధర్ నేతృత్వంలో డి.పోచంపల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో దాడులు నిర్వహించిన ఎసిబి అధికారులు బాధితుని దగ్గర నుండి 30 వేలు లంచం తీసుకొని కుడి చేతి ద్వారా ప్యాంట్ జేబులో పెట్టు-కుంటు-ండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. సదరు ఏఈ సురేందర్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో విధులు నిర్వహిస్తూ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు-న్నట్లు- సమాచారం. అతనిని అరెస్ట్ చేసిన అధికారులు విచారణ నిమిత్తం నాంపల్లి ఎసిబి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం రహస్యంగా ఉంచుతామన్నారు.

# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్

మహబూబ్‌నగర్,మార్చి27(సమయజ్యోతి):

దోమలపెంట ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్.చంద్ర, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, క్యాడవర్ డాగ్ ప్రతినిధి బృందం తదితరులు పాల్గొన్నారు.

# దంచికొడుతున్న ఎండలు

హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):

తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.




# లీకేజీ గురించి ప్రశ్నిస్తే కేసులు పెడతారా

## బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):

లీకేజీ కుంభకోణం నుంచి తప్పించుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ తన అలవాటు- ప్రకారం అడ్డదారులు తొక్కుతున్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..అని నిలదీశారు. లీకేజీ మాఫియాకు, కాంగ్రెస్ నాయకులకు ఉన్న సంబంధాలను ప్రజలకు చెప్పడం నేరమా..? అని అడిగారు. కెటిఆర్ దళితులను ఏమన్నారు.. ఎక్కడ ఎవరిని దూషించారని అట్రాసిటీ- కేసు పెట్టారు..? అని నిలదీశారు. ఆయనకు నిందితుల కులం తెలిసే అవకాశముందా..? అని అడిగారు. పదవ తరగతి విద్యార్థుల్లో ఎస్సి, ఎస్టిలు లేరా.. వారికి జరిగిన అన్యాయంపై కెటిఆర్, క్రిషాంక్ మాట్లాడకూడదా..? అని ప్రశ్నించారు. 80 మంది గురుకుల విద్యార్థుల ప్రాణాలు తీసిన రేవంత్ ప్రభుత్వంపైనా, ఎస్సి సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టించినందుకు, యాదాద్రిలో ఉప ముఖ్యమంత్రిని అవమానించినందుకు, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని గేట్లు- మూసి బంధించినందుకు, అసెంబ్లీ స్పీకర్‌ను దళితుడని అవమానించినందుకు సిఎం రేవంత్ రెడ్డి పైన కేసు నమోదు చేయాలని అన్నారు. చేవెళ్ల, ఇంద్రవెల్లిలో దళితులను మోసం చేసిన రాహుల్ గాంధీ, రేవంత్‌పై కేసు పెట్టాలని పేర్కొన్నారు. లగచర్లలో గిరిజన భూములను కబ్జా చేసిన తిరుపతి రెడ్డిపైనా, గ్రూప్ 1, 2లో వర్గీకరణ హామీ ఇచ్చి మోసం చేసిన రేవంత్‌పైనా అట్రాసిటీ- కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం కూడా చేతకాలేదని ఆరోపించారు.పోలీసులు, అధికారులు ఉండగా నిందితుడు పరీక్ష కేంద్రంలోకి ఎలా వెళ్లారని, జిరాక్స్ సెంటర్లు ఎలా తెరిచాయని అడిగారు. ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యే వరకు ఇంటలిజెన్స్ ఏం చేసింది..? అని నిలదీశారు.కెటిఆర్, క్రిశాంక్, దిలీప్ కొణతంపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.




# సెంట్రల్ వర్సిటీ భూముల వేలం ఆపండి

## సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):

జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం పక్రియను వెంటనే ఆపాలని సిఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్‌లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# టెన్త్ పేపర్ లీకేజీపై నిరసన

## బోర్డు కార్యాలయం ముందు బిఆర్ఎస్‌వి ధర్నా

హైదరాబాద్,మార్చి27(సమయజ్యోతి):

రాష్ట్రంలో పదవ తరగతి ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎస్‌ఎస్‌సీ బోర్డు కార్యాలయాన్ని ముట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా నిర్వహించారు.సీమాంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కయి పదోతరగతి ప్రశ్నపత్రాలను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నప్పటికీ పరీక్షలకు ముందు సమీక్షించకుండా, పరీక్షలు నిర్వహించడం వల్లే నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్, జుక్కల్‌లో పేపర్ లీకు జరిగిందని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ బాధ్యుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ భాధ్యులను వేంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నాలుగు పరీక్షలు నిర్వహిస్తే నాలుగు ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడం చూస్తుంటే విద్యాశాఖ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మ-క్కై-÷-క కాంగ్రెస్ ఎమ్మెల్యేలే లీకులకు పాల్పడటం సిగ్గుచేటు- అన్నారు. పరీక్షలు సరిగ్గా నిర్వహించమని కోరితే రేవంత్ రెడ్డి డైరెక్షన్లో కేటీ-ఆర్‌పై నకిరేకల్‌లో అక్రమ కేసు పెట్టారన్నారు. ముఖ్యమంత్రి పేషి నుండి ఆర్డర్ రాగానే సెకండ్లలో కేసులు నమోదు చేస్తున్నారు.. కానీ పేపర్ లీకేజీ కేసులో అసలు నిందితులను తప్పించారని ఆయన అన్నారు. పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మేము న్యాయ పరంగా కొట్లాడుతామన్నారు.

# ఉగాది ఉత్సవాలకు భారీగా భద్రత

శ్రీశైలం,మార్చి27(సమయజ్యోతి):

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో జరుగనున్న ఉగాది బ్రహ్మోత్సవాలకు పోలీసుశాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో అక్కడక్కడ జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకుని బ్రహ్మోత్సవాలకు భారీగా భద్రతా సిబ్బందిని మోహరించినట్లు- ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. అంకిత భావంతో, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తారన్నారు. రాయలసీమలోని నంద్యాల, కుర్నూలు, కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఆరుగురు డీఎస్పీలు, 40 మంది సీఐలు, వంద మంది ఎస్సైలు, సుమారు 1500 మంది సివిల్ పోలీసులు, 200 మంది ఆర్మ్‌డ్ పోలీసులు, 200 మంది ఏపీఎస్పీ పోలీసులు, మరో వంద బంది స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తులో మోహరించినట్లు- పేర్కొన్నారు. ఉగాది బ్రహ్మోత్సవాల్లో సుమారు 800 సీసీ కెమెరాలు, మూడు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు- చేసినట్లు- పేర్కొన్నారు. ట్రాఫిక్ కోసం 15 బ్లూకోట్స్, పది రక్షక్ వెహికిల్స్‌ను వినియోగించనున్నట్లు- పేర్కొన్నారు. దొంగతనాలను నివారించేందుకు -క్రై-మ్ పోలీసుల సేవలను వినియోగించనున్నట్లు- తెలిపారు. సెక్యూరిటీ-లో భాగంగా బాంబ్ డిస్పోజల్ టీ-మ్స్, క్యూలైన్స్ వద్ద తనిఖీ చేసేందుకు డీఎఫ్ఎండీ, హెచ్‌హెచ్‌ఎండీల సేవలు వినియోగించనున్నట్లు- పేర్కొన్నారు. సమావేశంలో నంద్యాల ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్, శ్రీశైలం టౌన్-1 సీఐ జీ ప్రసాదరావు పాల్గొన్నారు.

# పోలవరాన్ని నాశనం చేసిందే చంద్రబాబు

## మాజీమంత్రి అంబటి రాంబాబు ఫైర్

అమరావతి,మార్చి27(సమయజ్యోతి):

పోలవరం ప్రాజెక్టు పై ముఖ్యమంత్రి చంద్రబాబు గత జగన్ ప్రభుత్వంపై అన్ని అబద్ధాలే మాట్లాడుతున్నారని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గురువారం ఏపీ సీఎం పోలవరం ప్రాజెక్టును సందర్శించి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలనపై విరుచుకు పడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను రాంబాబు తిప్పికొట్టారు. పోలవరం నిధులు ప్రభుత్వానికి మళ్లించినట్లు రుజువు చేస్తే చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తానని అన్నారు. పోలవరాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబుయేనని విమర్శించారు. వైఎస్ జగన్ హయాంలో పోలవరం పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగాయని వెల్లడించారు. అబద్దాలు చెప్పటంలో అందరికన్నా పెద్దవాడు, నిజాలు చెప్పటంలో అందరికన్నా చిన్నవాడు చంద్రబాబేనని ఎద్దేవా చేశారు. పోలవరం నిర్మాణం సమయంలో రాష్ట్ర ప్రభుత్వమే పోలవరానికి ముందుగా డబ్బులు ఖర్చు పెట్టిన తరువాత కేంద్రం రీయింబర్ చేయడానికి కేంద్రంతో చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఇందులో డబ్బుల మళ్లింపు ఎక్కడ ఉంటు-ందని ప్రశ్నించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

## 25వేల కిలోమీటర్ల మేర ఫోర్‌లైన్ రోడ్ల విస్తరణ

**న్యూఢిల్లీ,మార్చి27(సమయజ్యోతి):**

దేశంలో ఏటా 4.8లక్షల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల వెల్లడించారు. వీటిలో 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన 1.88లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3శాతం నష్టపోతోందన్నారు. 2030 నాటికి ఈ ప్రమాదాల సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ.. రూ.6లక్షల కోట్లతో 16వేల కి.మీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు. రూ.10లక్షల కోట్లతో 25వేల కి.మీ మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నాం అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తైన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.

# టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

**కామారెడ్డి,మార్చి27(సమయజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పరీక్షా పత్రం లీకేజీ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటున్నా.. లీకేజీలు మాత్రం ఆగడం లేదు. తాజాగా బుధవారం కూడా కామారెడ్డిలో లీకేజీ ఘటన చోటు-చేసుకుంది. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో సిబ్బంది పరీక్షా పత్రంలోని కొన్ని ప్రశ్నలను లీక్ చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ అయింది. పరీక్షకు కొన్ని నిమిషాల ముందు సిబ్బంది కొందరు ప్రశ్నలను కాగితంపై రాసి బయటకు పంపారు. ఆ ప్రశ్నలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. జుక్కల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భీం, ఇన్విజిలేటర్ దీపికపై సస్పెన్షన్ వేటు వేశారు.

# ఎస్సీ కాలనీలో సిమెంట్ బల్లల ఏర్పాటు

**సమయజ్యోతి, చేగుంట :**

చేగుంట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి ఎస్సీ కాలనీ వారి కోరిక మేరకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. కాలనీవాసుల కోరిక మేరకు అయిత పరమజ్యోతి తన పుట్టినరోజు సందర్భంగా కాలనీవాసుల కోసం సిమెంట్ బలులు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాములు, కాలనీ వాసులు బక్క మైసయ్య, ఎర్ర యాదగిరి, విష్ణు, పుర్ర ఆగం, నర్సింలు, నాగరాజు, స్టాలిన్ ( నర్సింలు), దశరథం, రాములు, మౌలానా,బాబు, జర్నల్ సింగ్, సూరజ్ సింగ్, ఎరుకల లక్ష్మణ్, నాగరాజు, బాలు, దుర్గ, అక్బర్, బాలేష్,నరేష్, రాజ్యం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలు పట్టివేత

**సమయజ్యోతి న్యూస్ మార్చి 27 బజార్ హత్నూర్**

అక్రమంగా పశువులను తరలిస్తున్న 7 వాహనాలను పట్టుకొని పోలీసులకు అప్పగించిన సాబ్లే సంతోష్ సింగ్, యువకుల మహారాష్ట్ర నుండి అక్రమంగా పశువులను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు నేరడిగొండ మండలం రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద సాబ్లే సంతోష్ సింగ్, 30 మంది స్థానిక యువకులతో కలిసి 4 ఐచర్ లు , 3 బొలేరో వాహనాలను ఆపి పోలీసులకు సమాచారం అందించి తనిఖీలు నిర్వహించిన అనంతరం నేరడిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది



# రాజమండ్రిలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాలది యాక్షిడెంట్ కాదు ముమ్మాటికి హత్యగా బావిస్తున్నాం.

## పాస్టర్లకు రక్షణగా ప్రవీణ్ పగడాల చట్టం తీసుకురావాలి

## బిబిఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు.

**సమయజ్యోతి/ఓయూ:**

ఇటీవల పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ సభలకు విజయవాడ నుండి రాజమండ్రి కి వెళుతున్న సమయంలో రాజమండ్రిలో 24 వ తేదీన రాత్రి సమయంలో హత్య చేసి రోడ్డు పక్కన మృత దేహాన్ని పడేసిన బాధాకరమైన సంఘటనను ఉస్మానియా యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ సందర్భంగా డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ రాజమండ్రిలోని రోడ్డు పక్కన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృత దేహం మీద బైక్ పడేసి ఉంది, మొహం మీద మొత్తం గాయాలు ఉన్నాయి,బైక్ సీట్ మీద రక్తపు మరకలు ఉన్నాయి.అలాగే పక్కనే చెక్కమీద రక్తపు మరకలు ఉన్నాయి. ఈ సంఘటన యాక్సిడెంట్ అయినట్టు కనిపించడం లేదు కొంతమంది దుండగులు కావాలనే ప్రవీణ్ పగడాల గారిని పథకం ప్రకారం ప్రయాణిస్తున్న సమయంలో హత్య చేసి రోడ్డు పక్కన పడేసి వెళ్లారు అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులో భాగంగా.. మనిషిని మనిషిగా చూడండి,ప్రేమించండి,మతాల కన్నా మానవత్వం మిన్న, మనిషి వర్ధిల్లాలి, ప్రేమ వర్ధిల్లాలి, జ్ఞానం వర్ధిల్లాలి, సమానత్వ పునాదుల మీద విలువలతో వ్యవస్థ నిర్మాణం కావాలి అని,వ్యవస్థ మార్పు కోసం అనునిత్యం కృషి చేస్తూ, అనేక సభల్లో తన ఉపన్యాసాలతో ప్రజల్ని చైతన్యవంతం చేస్తున్న మానవతవాది,యువ మేధావి పాస్టర్ ప్రవీణ్ పగడాల గారిని హత్య చేయడం అంటే భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమే.పాస్టర్ ప్రవీణ్ పగడాల గారిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం.పాస్టర్ ప్రవీణ్ పగడాల గారి హత్య ఘటనను హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ



జరిపించాలి.సి.బి.ఐ ఎంక్వయిరీ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి.పాస్టర్లకు రక్షణగా ప్రవీణ్ పగడాల చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డి.బి.ఎస్.ఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్,ఎం.ఎస్.ఎస్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,ఓయూ జేఏసీ అధ్యక్షులు జోగు నరేందర్, డి.బి.ఎస్.ఏ నాయకులు మహిపాల్, రవీందర్, కిరణ్,ప్రశాంత్, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు సొందే ఆన్సర్, అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సమయజ్యోతి/నాచారం:**

నాచారం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఏర్పాటు అయ్యింది. శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు శింగిరికొండ నరసింహ అధ్వర్యంలో అధ్యక్షుడిగా శ్రీరామ్ (బండల)సత్యనారాయణ ను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా బొగ్గారపు రమేష్, కోశాధికారిగా ఏగిన భాస్కర్, ఉపాధ్యక్షుడుగా పుల్లూరి లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీగా గుండా మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిశాల లింగం, ముఖ్య సలహాదారులుగా డా. రమేష్, సకినాల రమేష్, బెలిదే బాలకృష్ణ, బచ్చు మోహన్, దారం శ్రీశైలం లను ఎన్నుకోగా సభ్యులు గా గంప చంద్ర శేఖర్, గోవింద సురేష్, నీలా సంతోష్, నల్లూరి సూర్యనారాయణ, గుజ్జా శశికాంత్, గౌరిశెట్టి నరేందర్, కాల్వ సంగమేశ్వర, పసుమతి రవి కుమార్, శ్రీకాకుళ శ్రవణ్ కుమార్, కొత్తమాసు శ్రీనివాస్, భీమవరపు సందీప్, కూకట్ల అనిల్ కుమార్ లు ఎన్నికయ్యారు. పిఆర్వో గా ఆకుతోట హరీష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ సంఘం అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఉగాది పండుగ పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాచారం మహంకాళి దేవాలయం లో ప్రధాన అర్చకులు వేదపండితులు వేదాంతం నరసింహమూర్తి చే పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయడంతో పాటు పంచాంగాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# జోగు రామన్న కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన కల్వకుంట్ల కవిత,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి జోగు రామన్న గారి కుటుంబాన్ని హైదరాబాద్ లో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మర్యాదపూర్వకంగా కలిశారు.హైదరాబాదులోని జోగు రామన్న నివాసాన్ని చేరుకున్న కవిత కు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కవిత బ్రేక్ ఫాస్ట్ చేసి పలు అంశాలపై చర్చించారు.ప్రస్తుతం సిసిఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షల గురించి జోగు రామన్న ని అడిగి తెలుసుకున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఒత్తిడి పెంచుతామన్నారు.ఈ సమయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్,యువ నాయకులు జోగు మహేందర్,రంగినేని శ్రీనివాస్,గోపి తదితరులు ఉన్నారు.



# తార్నాక లేబర్ అడ్డాలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి..

**సమయజ్యోతి/తార్నాక:**

తార్నాక డివిజన్లో బిజెపిజిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న తార్నాక లేబర్ అడ్డాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగాజిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి ఓపెన్ చేశారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కందడి నాగేశ్వర్ రెడ్డి డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్‌యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ పోచయ్య యాదవ్ గణేష్‌ముదిరాజ్ శారదా మల్లేష్ కనకట్ల హరి బిక్షపతి యాదవ్ మహిళామోర్చా జిల్లా ప్రెసిడెంట్ అనిత అనూష శ్రీనివాస్ చారి ప్రమోద్ కృష్ణమూర్తి నరసింహ రాష్ట్ర రజక సెల్ నాయకులు సంపత్ తార్నాక డివిజన్ మాజీ అధ్యక్షుడు రాము వర్మ చరణ్ రాజు టెంపుల్ సాయి లడ్డు రాజకుమార్ గోవర్ధను లేబర్ అడ్డా నాయకులు పెయింటర్ రాజు ఆటో మల్లయ్య వెంకన్నకనకరాజు నరేష్ సందీప్ పాల్గొన్నారు.




# అమరచింత లో క్రైస్తవులు శాంతి ర్యాలీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా**

పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని క్రైస్తవులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్టం రాజమండ్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం అనుమాన స్పదంగా ఉందని పాస్టర్ ఎం.ఎస్. హ్యాపీ పాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన కర్ణ,ప్రేమ, దయాగుణం కలిగి ఉంటారని అన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు అని అన్నారు. వారి మరణం చాలా బాధాకరమని అన్నారు. ప్రవీణ్ పగడాల కుటుంబానికి క్రైస్తవ సమాజం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంబి కర్మెల్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనువాస్ పీటర్, సెక్రెటరీ ఎస్. దినకుమార్, సహా సెక్రటరీ ఎస్. విజయ్ కుమార్, ట్రెజరర్ జె.ప్రకాశం, ఎస్.పి రత్నం, ఒబేద్, ఇమ్మానియేలు, అజయ్, ఎస్. ఈ.శ్యాంసుందర్,పాస్టర్ దివాకర్, జె. జె. ఏలియా తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఇంగ్లాండ్ సిరీస్ కు టీమిండియా కెప్టెన్ గా ఎవరు?

## జస్ప్రీత్ బుమ్రా సారథ్యం వహించే అవకాశం!




వచ్చే జూన్ లో ఇండియా ప్రతిష్టాత్మక ఇంగ్లాండ్ పర్యటన చేయబోతోంది. అందులో ఐదు టెస్టులను ఆడబోతోంది. జూన్ 20 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్ ద్వారా 2027 ఐసీసీ టెస్టు చాంపియన్ షిప్ ను టీమిండియా మొదలు పెట్టనుంది. అయితే ఇంగ్లాండ్ సిరీస్ కు కెప్టెన్ రోహిత్ శర్మ వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని రోహిత్ సారథ్యంలోనే భారత్ నెగ్గిన నేపథ్యంలో, ఈ సిరీస్ కు కూడా అతడినే కెప్టెన్ గా ఎంపిక చేసే అవకాశముందని సమాచారం. నిజానికి టెస్టుల్లో రోహిత్ ప్రదర్శన అంత బాగా లేదు. అటు ఆటగాడిగా, ఇటు కెప్టెన్ గా తను గతేడాది ఘోరంగా విఫలమయ్యాడు. ముఖ్యంగా తను కెప్టెన్ గా ఉన్నప్పుడే సొంతగడ్డపై 12 ఏళ్ల తర్వాత భారత్ టెస్టు సిరీస్ కోల్పోయింది. న్యూజిలాండ్ 3-0తో ఇండియాను క్లీన్ స్వీప్ చేసింది. అలాగే ఆస్ట్రేలియాలో సిరీస్ ను 3-1తో కోల్పోయింది. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్ కు వెళ్లే అర్హతను భారత్ కోల్పోయింది. అలాగే ప్లేయర్ గాను తాను ఈ సిరీస్ లో ఘోరంగా విఫలమయ్యాడు. కెప్టెన్ గా టీమ్ ను లీడ్ చేస్తూ, ఫామ్ కోల్పోవడంతో సిడ్నీలో జరిగిన ఆఖరి టెస్టులో రోహిత్ తనకుతానుగా తప్పుకున్నాడు. ఈ మ్యాచ్ కు జస్ప్రీత్ బుమ్రా సారథ్యం వహించాడు. ఇక ఆ సిరీస్ లో మూడు టెస్టులాడి కేవలం 31 పరుగులు మాత్రమే హిట్ మ్యాన్ చేశాడు. అయితే ఆ తర్వాత నుంచి భారత జట్టు స్థిరపడింది. సొంతగడ్డపై ఇంగ్లాండ్ పై వన్డే సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసింది. అలాగే మెగా టోర్నీని నెగ్గింది. అందుకే రోహిత్ సారథ్యంపై నమ్మకముంచి, జట్టు పగ్గాలు అతనికే అప్పజెప్పనున్నారు. 2007లో చివరిసారిగా ఇంగ్లాండ్ లో టెస్టు సిరీస్ నెగ్గిన భారత్, అప్పటి నుంచి మరో సిరీస్ కోసం ఎదురు చూస్తోంది. ఐపీఎల్ చివరివారంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయనున్నారు. అప్పటికే నాకౌట్ మ్యాచ్ లపై స్పష్టత వచ్చే నేపథ్యంలో ఆటగాళ్ల అందుబాటుపై క్లారిటీ వస్తుంది. సీరీస్ లో ఆడబోయే ప్లేయర్ల గురించి ఆయా ఫ్రాంచైజీలకు బోర్డు సమాచారం ఇవ్వనుంది. ఇక సిరీస్ కోసం బీసీసీఐ భారీగానే సన్నాహకాలు చేస్తోంది. టీమిండియా ప్లేయర్లతో ఇండియా-ఏ టీమ్ ను ఏర్పాటు చేసి, రెండు ప్రాక్టీస్ మ్యాచ్ ను ఇంగ్లాండ్ గడ్డపై ఆడించనున్నారు. ప్రాక్టీస్ మ్యాచ్ ల్లో ఆడటం ద్వారా అక్కడి పరిస్థితులకు అలవాటు కావచ్చనేది బీసీసీఐ ఆలోచనగా తెలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులు పాటు జరిగే ఈ మ్యాచ్ లను కాంటర్ బరీ, నార్తాంప్టన్ లో ఆడతారు. మే 30, జూన్ 6 నుంచి ఈ మ్యాచ్ లు జరుగుతాయి. ఇక జూన్ 20 నుంచి ప్రారంభమయ్యే ఇంగ్లాండ్ పర్యటన 45 రోజులపాటు సాగి, ఆగస్టు ఫస్ట్ వీక్ లో ముగుస్తుంది. ఈ సిరీస్ లో ఇరుజట్లు ఐదు టెస్టులు ఆడుతాయి.





# సన్‌రైజర్స్‌ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు

## ఆకాశ్ చోప్రా సూచనలు

గత ఐపీఎల్ సీజన్? నుంచి సర్?రైజర్స్? హైదరాబాద్? జట్టు అన్?స్టాపబుల్?గా దూసుకెళ్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసిన్, నితీశ్? కుమార్ రెడ్డి వంటి ప్లేయర్లు 2024లో అద్భుతంగా రాణించారు. అయితే ఇప్పుడు స్టార్ హిట్టర్? ఇషాన్? కిషన్? రాకతో జట్టు మరింత ప్రమాదకరంగా తయారైంది. 2025 సీజన్?లో తొలి మ్యాచ్?లోనే రాజస్థాన్? రాయల్స్?ను చిత్తు చేసింది ఎస్?ఆర్?హెచ్?. రాయల్స్?కు 286/6 టార్గెట్ హైదరాబాద్? ఇచ్చింది. ఈ జట్టులోని టాప్? ఆరుగురు ప్లేయర్లు 200 లేదా అంతకంటే ఎక్కువ స్ట్రైక్? నమోదు చేశారు. ఇషాన్ కిషన్? 47 బంతుల్లో 106 పరుగులు సాధించగా, ట్రావిస్ హెడ్ 31 బంతుల్లో 67 పరుగులు చేశాడు. అభిషేక్ (24), హెన్రిచ్ (34), నితీష్ (30), అనికేత్ వర్మ (7) దూకుడుగా బ్యాటింగ్ చేశారు. రాజస్థాన్? ఎంత ప్రయత్నించినా 242/6 స్కోరు చేసి 44 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. గురువారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్? జరుగుతున్న నేపథ్యంలో సన్?రైజర్స్?పై భారత్? మాజీ క్రికెటర్? ఆకాశ్? చోప్రా ఆసక్తికరవ్యాఖ్యలు చేశాడు. ఎస్?ఆర్?హెచ్? బ్యాటర్లపై స్ట్రైక్? రేటుపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. సన్?రైజర్స్?ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు పలు సూచనలు చేశాడు. "ఎవరు అలా (క్రికెట్) ఆడతారు? ఆ జట్టు బ్యాటర్ల స్ట్రైక్ రేట్ల గురించి సన్?రైజర్స్ ఓ వీడియోను అప్‌లోడ్ చేసింది. వారిలో ఒక్కరికి కూడా 200 కంటే తక్కువ స్ట్రైక్ రేట్ లేదు. వారందరూ 200 మార్కును తాకుతున్నారు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయడం %జూా+%కి మంచిది. ఎల్?ఎస్?జీ పరుగులు చేసి ఎస్?ఆర్?హెచ్?పై ఒత్తిడి పెంచాలి. సన్?రైజర్స్?ను పరీక్షించగల ఏకైక మార్గం అదే. ఎందుకంటే వారు ముందుగా బ్యాటింగ్ చేస్తే, మీకు ఎలాంటి అవకాశం ఇవ్వరు" అని అన్నాడు.

# బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోందా?

## ఆదాయంలో భారీగా కోత విధించనున్న ఐసీసీ!!

ప్రపంచంలోనే సంపన్నమైన బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి. ఇప్పుడు బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోంది. ఇకనుంచి ప్రతిఏటా అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి వచ్చే ఆదాయం భారీగా తగ్గిపోనుంది. వరల్డ్ క్రికెట్ సంఘం ఒత్తిడి మేరకు బీసీసీఐ తాను అందుకుంటున్న సింహ బాగం వాటాను కోల్పోతుంది. ప్రపంచ క్రికెట్లో ఆదాయ పంపిణీలో అసమానతలు ఉన్నాయని..ధనిక బోర్డుకు వచ్చే వాటాను తగ్గించుకోవాలని ప్రపంచ క్రికెట్ సంఘం ఈ మధ్యే ఐసీసీకి సూచన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీసీఐకి సమర్పిస్తున్న 40శాతం వాటాను 10శ్శానికి తగ్గించుకోవాలని సూచించింది డబ్ల్యూసీఏ. అయితే ఈ విషయంపై ఐసీసీ చైర్మన్ జైషా, పాలక మండలి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐసీసీ తర్వాత ప్రపంచ క్రికెట్లో బీసీసీఐ పెద్దన్నలా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యే పాకిస్తాన్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులను దుబాయ్ లో నిర్వహించడంపై విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదాయ అసమానతల గురించి బీసీసీఐ వాటా 30శాతం తగ్గించడం గురించి ప్రపంచ క్రికెట్ సంఘం సూచన చేయడం బీసీసీఐకి ఇప్పుడు మరింత తలనొప్పిగా మారనుంది. 2023లో దాని ఆదాయ నమూనాను సవరించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) 2024 నుండి 2027 వరకు ఏటా %వి%230 మిలియన్లు (రూ. 1960 కోట్లు) అందుకుంటుంది. అది %×జజ% వార్షిక ఆదాయం %వి%600 మిలియన్లు (రూ. 5140 కోట్లు)లో దాదాపు 38.50% అవుతుంది. ఆ సమయంలో ఈ చర్యను చాలా మంది విమర్శించారు. మొత్తం 11 మందిలో మరే ఇతర పూర్తి స్థాయి సభ్యునికి కూడా రెండంకెల వాటా లభించలేదు కాబట్టి. 90 కంటే ఎక్కువ మంది అసోసియేట్ సభ్యులు సంవత్సరానికి దాదాపు %వి%67.50 మిలియన్లు (రూ. 578 కోట్లు) పొందుతారు. ఐసిసి ఆదాయ వాటాను తగ్గించి, నిర్మాణాత్మక మార్పులు చేయాలని డబ్ల్యుసిఎ తెలిపింది. %జూూచీఙతీఱఎఱఅటశీ% ప్రకారం, %ఔజూ, ×జజ%ని %దీజజ×% ఆదాయ వాటాను 40% (ఖచ్చితంగా 38.50) నుండి 10%కి తగ్గించాలని కోరుతోంది. వారు ప్రస్తుత నమూనాను అధ్యయనం చేశారు. %×జజ% ఉత్పత్తి చేసే మొత్తం ఆదాయంలో 70% సంవత్సరంలో కేవలం మూడు నెలల్లోనే సంపాదిస్తున్నట్లు కనుగొన్నారు. ఇంకా, బిగ్ 3 (భారతదేశం, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా) దేశాలు మొత్తం ఆదాయంలో 83% పంచుకున్నాయని వారు

# ముంబైలో నివాసం విషయంలో వచ్చిన విభేదాలే కారణమా!

## యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులపై చర్చ

టీమిండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఇటీవలె తన మాజీ భార్య ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు తరఫున ఆడుతూ బిజీ ఉన్నాడు. అయితే.. కోర్టులో పరస్పర అంగీకరంతో విడిపోతున్నట్లు ఈ చాహల్, ధనశ్రీ ప్రకటించినప్పటికీ.. వారి విడాకులకు ఒక బలమైన కారణం ఉందనే సంచలన విషయం తాజాగా బయటపడింది. అసలు విషయం ఏంటంటే.. 2020లో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి ధనశ్రీ హర్యానాలోని చాహల్ ఇంట్లో భర్త, అత్తమామలతోనే కలిసి ఉంటుంది. డ్యాన్స్ షోలతో పాటు ఇతర అత్యవసర పనులు ఉన్న టైమ్‌లో హర్యానా నుంచి ముంబైకి వెళ్లి వస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే మనం ముంబైలోని ఉందామని చాహల్‌ను కోరింది ధనశ్రీ. కానీ, అందుకు చాహల్ ఒప్పుకోలేదు. తన తల్లిదండ్రులతో పాటు ఇక్కడే హర్యానాలోనే ఉండాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య విభేదాలకు కారణం అయింది. తల్లిదండ్రులతో కలిసి హర్యానాలోనే ఉందామని చాహల్, లేదు.. మనం ముంబైలో వేరే కాపురం పెడదామంటూ ధనశ్రీ పట్టుబట్టారు. ఎక్కడ ఉండాలనే విషయంలో ఇద్దరి మధ్య ఏకాభ్రియం రాకపోవడంతో.. విడాకులు తీసుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందుకోసం ఫ్యామిలీ కోర్టులో విడాకులకు అప్లై చేయగా.. వారికి కోర్టు ఆరు నెలల కూలింగ్ పిరియడ్ ఇచ్చింది. కానీ, ఫ్యామిలీ కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. తమకు వెంటనే విడాకులు కావాలని, తాము రెండేళ్లుగా విడివిడిగానే జీవిస్తున్నామంటూ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు వీరికి విడాకులు మంజూరు చేసింది. ఇలా వేరే కాపురం పెట్టాలనే ఆలోచన ఇద్దరి మధ్య వివాదానికి కారణమై.. చివరికి విడిపోయేలా చేసిందని విశ్వసనీయ సమాచారం. అయితే విషయంపై అటు ధనశ్రీ కానీ, చాహల్ కానీ లేదా వారి కుటుంబ సభ్యులు కానీ ఈ విషయంపై స్పందించలేదు. ఇద్దరు పరస్పర అంగీకారంతోనే విడిపోతున్నట్లు విడాకుల పిటీషన్‌లో పేర్కొన్నారు.

# ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది

## సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్



ఐపీఎల్ 2025లో భాగంగా మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమవుతోంది. సీఎస్కే - ఆర్సీబీ జట్లు హోరాహోరీగా తలపడనున్నాయి. ఈ సందర్భంగా సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. మ్యాచుకు ముందు కీలక కామెంట్స్ చేశాడు. ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లీతో తలపడితే ఎలా ఉంటుందో వివరించాడు.జియోస్టార్ స్టార్ నహీ ఫార్‌లో రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. "ఆర్సీబీతో మ్యాచ్ ఆడేందుకు నిజంగా ఎక్సైటింగ్ గా ఉన్నాను. ముఖ్యంగా ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటీదార్ పై ఆడేందుకు రెడీగా ఉన్నాను. రజత్ పటీదార్ ను సారథిగా ఎంపిక చేసి ప్రకటించినప్పుడు వెంటనే నేను అతడికి మెసేజ్ చేసి అభినందించాను. మేం గత కొన్నేళ్లుగా మంచి స్నేహితులుగా ఉన్నాం. ఒకరినొకరు బాగా తెలుసు. పైగా ఆర్సీబీ బలమైన జట్లలో ఒకటి." అని చెప్పుకొచ్చాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీతో తలపడటం ఎలా ఉంటుందో వివరించాడు సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్. "వాళ్లు ప్రతిఏడాది గొప్పగానే చేస్తారు. ఈ ఏడాది కూడా గొప్పగానే ప్రారంభించారు. అయితే ప్రత్యర్థి జట్టులో విరాట్ కోహ్లీ ఉంటే, బరిలోకి దిగి ఆడుతుంటే, అతడితో మరింత తలపడాలనే ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుంది. చాలా కాలం నుంచి అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ఆర్సీబీ, దేశం తరఫున నిలకడగా అద్భుతంగా ఆడుతున్నాడు. కాబట్టి ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది. అందుకే ముంబయి ఇండియన్స్ తర్వాత మేం అత్యంత ఎక్కువ ఆసక్తిగా ఎదురుచూసే రెండో మ్యాచ్ ఇదే" అని రుతురాజ్ పేర్కొన్నాడు.

# ఇండియా-ఏ తరపున ఆడనున్న కోహ్లీ, రోహిత్ శర్మ!

టీమిండియా ఆటగాళ్లంతా ప్రస్తుతం ఐపీఎల్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రతీ రోజు మ్యాచ్‌తో క్రికెట్ ఫ్యాన్స్ కూడా ఐపీఎల్ ఫీవర్‌తో ఊగిపోతుండగా.. మరోవైపు బీసీసీఐ ఓ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ఇండియా-ఏ తరపున ఆడాల్సిందిగా కోరే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. అదేంటి.. ఈ దిగ్గజ క్రికెటర్లు ఎందుకు ఇండియా-ఏ జట్టు తరఫున ఆడాలి? అని అనుకుంటున్నారా? అందుకు ఓ కారణం ఉంది. ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల లాంగ్ సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20 నుంచి ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. 2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ ఈ సిరీస్ నుంచి ప్రారంభం అవుతుంది. డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎంతో కీలకమైన ఈ సిరీస్‌లో టీమిండియా ఎలాగైన మంచి ప్రదర్శన చేయాలని బీసీసీఐ భావిస్తోంది. అందుకోసమే ఈ సిరీస్ కోసం భారత ఆటగాళ్లను రెడీ చేసేందుకు బీసీసీఐ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఈ సిరీస్‌కు ముందు,




ఇండియా-ఏ జట్టును మే 30 నుండి రెండు టూర్ మ్యాచ్‌ల కోసం ఇంగ్లండ్ కు పంపనుంది. మొదటి నాలుగు రోజుల మ్యాచ్ మే 30 నుండి కాంటర్‌బరీలోని సెయింట్ లారెన్స్‌లోని స్పిట్‌ఫైర్ గ్రౌండ్‌లో జరుగుతుంది. రెండవ మ్యాచ్ ఒక వారం తర్వాత జూన్ 6న నార్తాంప్టన్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. ఈ రెండింటిలో తొలి మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టులో సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఉండే ఛాన్స్ ఉంది. రెడ్ బాల్ క్రికెట్‌లో గత కొంతకాలంగా ఈ సీనియర్ క్రికెటర్లు సరైన ప్రదర్శన చేయలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లీ ఒక సెంచరీ చేసినప్పటికీ.. పెద్దగా ప్రభావం చూపలేదు. కేవలం 23.75 యావరేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇక రోహిత్ అయితే దారుణంగా విఫలం అయ్యాడు. ఒక మ్యాచ్‌కు తనే స్వయంగా దూరంగా ఉన్నాడు. వీరిద్దరూ ఇంగ్లండ్ సిరీస్‌లో ఎంతో కీలకం. వీరిని ఫామ్‌లోకి తీసుకొచ్చేందుకే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ ప్లే ఆఫ్స్ 20, 21, 23 తేదీల్లో జరగనున్నాయి. అలాగే ఫైనల్ మే 25న జరుగుతోంది. ఒక వేళ ముంబై, ఆర్సీబీ ఫైనల్‌కు చేరితే.. రోహిత్, కోహ్లీ బిజీ షెడ్యూల్‌తో తీవ్ర ఇబ్బంది పడే అవకాశం ఉంది. మరి దీన్ని బీసీసీఐ ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

# నితిన్‌కు క్షమాపణలు చెప్పిన ఆది పినిశెట్టి

టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ నటించిన తాజా చిత్రం రాబిన్ హుడ్. ఛలో, భీష్మ చిత్రాలను తెరకెక్కించిన వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఎక్స్‌ట్రార్డీనరి మ్యాన్ తర్వాత నితిన్ తో మరోసారి జత కట్టింది శ్రీలీల. అలాగే ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో క్యామియో రోల్ పోషించనున్నాడు. ఇక కేతిక శర్మ స్పెషల్ సాంగ్ లో సందడి చేసింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న రాబిన్ హుడ్ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నితిన్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు మరో నటుడు ఆది పిని శెట్టి. అదే సమయంలో ఒక విషయంలో తనను క్షమించాలని నితిన్ ను కోరాడు. ఈ మేరకు ఆది పినిశెట్టి చేసిన ట్వీట్ ఇప్పుడు వైరలవుతోంది. గత నెలలో ఆది పినిశెట్టి హీరోగా నటించిన శబ్దం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో లక్ష్మీ మేనన్ హీరోయిన్ గా నటించింది. ఆకట్టుకునే కథా, కథనాలు, విజువల్స్, బీజీఎమ్ ఇలా శబ్దం సినిమాలో చాలా పాజిటివ్ అంశాలు ఉండడంతో ఆడియెన్స్ ను బాగానే మెప్పించింది. అయితే శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో నితిన్ ఒక ట్వీట్ చేశాడు. ఆది పినిశెట్టితో పాటు శబ్దం మూవీ యూనిట్ కు ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. అయితే తన సినిమా ప్రమోషన్ల లో బిజీగా ఉన్న ఆది పినిశెట్టి నితిన్ ట్వీట్ కు రిప్లై ఇవ్వలేకపోయాడట. ఈ క్రమంలోనే నితిన్ సినిమా రాబిన్ హుడ్ సినిమా రిలీజ్ నేపథ్యంలో ఆది పినిశెట్టి ట్వీట్ పెట్టాడు. నితిన్ కు సారీ చెబుతూ రిప్లై ఇచ్చాడు. 'ఇంత లేట్ అయినందుకు సారీ. అప్పుడు శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో ఇష్యూ ఉండడం వల్ల సరిగ్గా స్పందించలేకపోయాను. ఇంత లేటుగా రిప్లై ఇస్తున్నందుకు సారీ' అని ట్వీట్ చేశాడు. అలాగే నితన్ రాబిన్ హుడ్ సినిమా యూనిట్ కు ఆల్ ది బెస్ట్ కూడా చెప్పాడు ఆది పినిశెట్టి. ప్రస్తుతం ఈ ట్వీట్ కూడా నెట్టింట వైరలవుతోంది.





# వరుస సినిమాలతో హిట్ కొట్టేస్తున్న రష్మిక

ఒక్కో సినిమాకు రూ.10 కోట్లు

ఆమె కారు ఖరీదే రూ. 2 కోట్లు

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. ప్రస్తుతం వరల్డ్ వైడ్ మారుమోగుతున్న పేరు. యానిమల్, పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఇటీవలే ఛావా సినిమాతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో గత రెండేళ్లలో మూడు పాన్ ఇండియా చిత్రాలకు ఏకంగా రూ.3 వేల కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాదు.. ప్రస్తుతం తెలుగుతోపాటు హిందీలోనూ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది ఈ అమ్మడు. ఇటీవలే సికందర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ నటించిన ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల పోర్బ్స్ నివేదిక రష్మిక సంపాదనను బయటపెట్టింది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. రష్మిక ఆస్తులు రూ.66 కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. అలాగే ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు వసూలు చేస్తుందట. ఇదిలా ఉంటే.. సాధారణంగా సినీరంగంలో హీరోహీరోయిన్స్ ఖరీదైన స్వాంకీ కార్లలో దిగడం కొందరు బాలీవుడ్ స్టార్లకు సాధ్యం అని భావిస్తాం.. తాజాగా నేషనల్ క్రష్ సైతం ఖరీదైన కారుకు ఓనర్ అయ్యింది. ఇటీవలే ఆవె మెర్సిడెస్ బెంజ్ ఎస్ 450ని కొనుగోలు చేసింది. ఈ కారు ధర దాదాపు రూ.2 కోట్లకు పైగా ఉంటుందని టాక్. నిజానికి సినీతారలకు ఆటోమొబైల్స్ పట్ల ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. చాలా మంది తారలు రోల్స్ రాయిస్, లంబోర్గినీ, మే బ్యాక్ వంటి ఖరీదైన కార్లలో సంద చేస్తుంటారు. ఇక ఇప్పుడు రష్మిక సైతం లగ్జరీ కారులో షికారు చేస్తూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం రష్మిక గ్యారేజీలో 5 రకాల లగ్జరీ బ్రాండ్ కార్లు ఉన్నాయి. ఈ కార్ల కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది.

# ఎన్టీఆర్‌తో తెలుగులో మాట్లాడిన జపాన్ అభిమాని

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర ప్రమోషన్స్‌లో బిజిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లిన తారక్ అక్కడి మీడియాతో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే ప్రమోషన్స్ అనంతరం అభిమానులను కలుసుకున్న తారక్‌కి ఒక లేడి అభిమాని షాక్ ఇచ్చింది. ఆమె తారక్ వద్దకి వచ్చి.. తారక్ అన్న నేను ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చూసి తెలుగు నేర్చుకున్నాను. నేను మీతో తెలుగులో మాట్లాడలని రెండు ఏండ్ల నుంచి ఈ తెలుగు బుక్‌ని పట్టుకుని తిరుగుతున్నాను. మీరు నా లైఫ్‌కి స్పూర్తి.. అని ఆమె చెప్పాగా.. తారక్ మాట్లాడుతూ.. మీరు మా అందరికీ పెద్ద స్పూర్తి అంటూ ఆ అభిమానికి ఆటోగ్రాఫ్‌ని ఇచ్చిన వీడియోను పంచుకున్నాడు. నేను జపాన్ వెళ్లిన ప్రతిసారి నాకు అందమైన జ్ఞాపకాలను అందిస్తుంది. కానీ ఈసారి పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. ఒక జపనీస్ అభిమాని నాతో సినిమా చూసిన తర్వాత తెలుగు నేర్చుకున్నానని చెప్పడం నన్ను నిజంగా కదిలించింది. సినిమా, భాషల పట్ల ప్రేమికుడిగా ఉన్న నాకు, ఒక సినిమా రెండు సంస్కృతుల మధ్య సేతువుగా పనిచేసి, ఒక అభిమానిని ఒక కొత్త భాష నేర్చుకునేలా ప్రేరేపించడం అనేది నేనెన్నటికీ మరచిపోలేని విషయం. భారతీయ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రయాణిస్తూ ఇలాంటి అద్భుతాలను సృష్టిస్తుండటం మరోసారి దాన్ని జరుపుకోవడానికి కారణం అయింది. జపనీస్ అభిమాని నాతో తెలుగులో మాట్లాడినప్పుడు, ఆమె కళ్లలో పట్ల ఉన్న ఆరాధన.. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అంకితభావం నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ఒక సినిమా కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, భాషలను, సంస్కృతులను కలపడానికి ఇంతటి శక్తిని కలిగి ఉంటుందని ఆ క్షణంలో నేను గ్రహించాను. ఇది నా జపాన్ పర్యటనలోనే అత్యంత ప్రత్యేకమైన అనుభవంగా మిగిలిపోయిందంటూ తారక్ రాసుకోచ్చాడు.






# గేయ్ మార్చేసిన ధన్య బాలకృష్ణ

ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహాయ నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. పేరుకు సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది నటి ధన్య బాలకృష్ణ. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సాఫ్ట్‌వేర్ సుధీర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందీ ముందుగుమ్మ. నటన, అందంతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. వరుస అవకాశాలను సొంతం చేసుకుంటూ దూసుకెళు తోంది. తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అటు వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫాంలోనూ పలు వెబ్ సిరీస్ చేస్తూ రాణిస్తోంది.

# పని రాక్షసుడు చిరంజీవి : జేడీ చక్రవర్తి

మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో టాప్ హీరోగా ఎదిగారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండడం ఆయన మనస్తత్వం. ఎప్పుడు కూడా పెద్దగా వివాదాల జోలికి వెళ్లరు. తనని ఎవరైన పొగడడమే తప్ప విమర్శించడం అనేది ఉండదు. చిరంజీవిపై చెత్త చెత్త వార్తలు వస్తే.. మెగా ఫ్యాన్స్ అస్సలు సహించరు. అయితే ఓ సారి గులాబి హీరో జేడి చక్రవర్తి ..చిరంజీవి పెద్ద దుర్మార్గుడు.. రాక్షసుడని సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. జేడీ చక్రవర్తి ఓ మెగా అభిమాని . ఆయన హార్డ్ కోర్ ఫ్యాన్. ఆర్జీవీ గ్యాంగ్‌లో జేడీ చక్రవర్తి ఉన్నా కూడా.. అతనికి ఎవరిపైన ప్రేమ, అభిమానం ఉంటే వ్యక్తపరిచే విధానం వేరేలా ఉంటుంది. అప్పట్లో అలీతో సరదాగా షోలో జేడీ చక్రవర్తి మాట్లాడిన మాటలు ఇప్పుడు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. చిరంజీవి ఎంత కష్టపడతాడు అని చెప్పడానికి జేడీ చక్రవర్తి కొన్ని పరుష పదాలని ఉపయోగించాడు. ఘరానా మొగుడు సినిమా షూటింగ్ టైంలో జరిగిన సంఘటనని గుర్తు చేసుకుంటూ వారంకి పైగా రోజూ షూటింగ్ జరుగుతోందట. అందరూ వస్తున్నారు.. పోతోన్నారు కానీ.. చిరంజీవి మాత్రం షాట్ అయిపోయిన తర్వాత కూడా పక్కనే ఉన్న అంబాసిడర్ కార్లో పడుకుంటున్నాడట. అప్పట్లో కార్‌వ్యాన్స్ ఉండవు కాబట్టి మేకప్ రూమ్‌లో పడుకునేవారు. అయితే నేను చిరంజీవి గారిని కార్లో ఎందుకు పడుకున్నారు అని అభిమానిగా ఉండబట్టలేక అడిగాను. అప్పుడు ఆయన సమాధానం ఇస్తూ.. నేను ఒక వేళ మేకప్ రూంలో రెస్ట్ తీసుకుంటే.. నన్ను చిత్రయూనిట్ పిలవదు.. అందుకే ఇక్కడ పడుకున్నాను.. ఇక్కడ ఉంటే డైరెక్టర్ షాట్ రెడీ అంటే నాకు వినిపిస్తుంది.. నేను వెంటనే వెళ్లొచ్చు అని చెప్పారు. ఆయన అంత పని రాక్షసుడు.. దుర్మార్గుడు అంటూ చిరు పడే కష్టం గురించి చాలా గొప్పగా చెప్పుకొచ్చాడు జేడి. ఇక జ్వాల సినిమా టైంలోనూ రాళ్లు పగిలే ఎండలోనూ ఎంతో కష్టపడ్డారని, చర్మం కూడా కమిలిపోయిందని అన్నారు. జేడీ గతంలో చేసిన కామెంట్స్‌ని ఇప్పుడు మెగా అభిమానులు నెట్టింట్లో ట్రెండ్ చేస్తున్నారు.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685